ADVERTISING
నేటి దర్శిని తెలుగు దిన పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365

WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక
సత్య శోధనే మా లక్ష్యం...

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి దర్శిని ఆహ్వానం పలుకుతుంది. తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
Contact Number 9059328777

రంగారెడ్డి శుక్రవారం 17-07-2026 సంపుటి: 02 సంచిక : 76 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని
Ranga Reddy Friday, 17-07-2026 Volume :02 Issue: 76 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani




## న్యూజిలాండ్‌లో భారీ భూకంపం..

- రిక్టర్ స్కేలుపై 5.9 తీవ్రత నమోదు
- తే అనావ్ సమీపంలో కంపించిన భూమి.. 40 కి.మీ. దూరంలో కేంద్రం
- తొలుత 6.3గా అంచనా.. తాజా విశ్లేషణలో 5.9గా నిర్ధారణ
- సౌత్ ఐలాండ్ పశ్చిమ తీరానికి సునామీ హెచ్చరికలు
- హెచ్చరికల నుంచి సలహాకు మార్పు.. తగ్గిన ముప్పు స్థాయి
- తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన
- సముద్రంలోకి వెళ్లొద్దు.. బీచ్‌లకు దూరంగా ఉండాలని పర్యాటకులకు పిలుపు

2

న్యూజిలాండ్‌లో భూకంపం కలకలం సృష్టించింది. దక్షిణ ద్వీపం సమీపంలోని సముద్ర గర్భంలో 5.9 తీవ్రతతో బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. తొలుత భూకంప తీవ్రతను 6.3గా అంచనా వేసిన అధికారులు, అనంతరం తాజా విశ్లేషణల ఆధారంగా దాన్ని 5.9గా సవరించారు. భూకంప కేంద్రం తీర ప్రాంతానికి సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు గుర్తించారు. భూకంపం సంభవించిన వెంటనే న్యూజిలాండ్ అధికారులు అప్రమత్తమయ్యారు. దక్షిణ ద్వీపంలోని తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. మిల్‌ఫోర్డ్ సౌండ్ నుంచి పుయిసెగర్ పాయింట్ వరకు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అయితే పరిస్థితిని సమీక్షించిన తర్వాత సునామీ ముప్పు స్థాయిని తగ్గించారు. ప్రస్తుతం పెద్దగా ప్రమాదం లేదని భావిస్తున్నప్పటికీ, తీర ప్రాంత ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు. సముద్రంలో అసాధారణ అలలు, నీటి మట్టంలో మార్పులు కనిపించే అవకాశం ఉందని హెచ్చరించారు.




## శవపేటికలో ట్రంప్!

- అమెరికా--ఇరాన్ ఉద్రిక్తతల వేళ తీవ్ర వ్యాఖ్యలతో పోస్టర్
- ఖమేనీ మరణానికి ప్రతీకారం కోరుతున్న ఇరాన్ వర్గాలు
- యుద్ధ పరిణామాలతో అమెరికాపై పెరిగిన వ్యతిరేకత
- ట్రంప్ చిత్రంతో కూడిన హోర్డింగ్ అంతర్జాతీయ చర్చకు దారి
- టెహ్రాన్ వీధుల్లో కనిపించిన ఆగ్రహ సంకేతం

2

# బోనమెత్తిన గోల్కొండ

### జగదాంబమ్మకు తొలి బోనం సమర్పణ

- పట్టువస్త్రాలు అందజేసిన మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్
- ఎల్ నినో ప్రభావం తగ్గి తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురవాలని అమ్మవారిని ప్రార్థించాం: మంత్రి కొండా సురేఖ
- సందర్శకులతో కిటకిటలాడిన గోల్కొండ కోట పరిసరాలు
- అలరించిన పోతరాజుల విన్యాసాలు

**హైదరాబాద్ జూలై 16, (నేటి దర్శిని)**
తెలంగాణ జీవన వైవిధ్యానికి, భక్తికి, ఐక్యతకు ప్రతీక అయిన ఆషాఢం బోనాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌లోని గోల్కొండ జగదాంబమ్మకు తొలి బోనం సమర్పించారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా లంగర్‌హౌస్ నుంచి పోతురాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాల మధ్య గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబ మహంకాళి(ఎల్లమ్మ) అమ్మవారికి మంత్రులు పట్టువస్త్రాలు, బంగారు బోనాన్ని సమర్పించారు. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు,

-మిగతా 2 లో









## యూపీఎస్సీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

- తెలంగాణ యువతకు ప్రభుత్వం మరో సువర్ణావకాశం
- జూలై 17 నుంచి ఆగస్టు 7 వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ
- ఎంపికైన వారికి 10 నెలల ఉచిత కోచింగ్‌తో పాటు నెలకు రూ.5 వేల స్టైపెండ్,పుస్తకాల కోసం మరో రూ.5 వేల ఆర్థిక సాయం : మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ జూలై 16, (నేటి దర్శిని)**
యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర) పరీక్షలకు సిద్ధమవుతున్న తెలంగాణ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. జూలై 17 నుంచి ఆగస్టు 7 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తామని, స్క్రీనింగ్ టెస్ట్‌లో ఎంపికైన అభ్యర్థులకు 10 నెలల పాటు ఉచిత కోచింగ్ అందించనున్నట్లు బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మార్గదర్శకత్వంలో అమలవుతున్న ఈ కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.5 వేల స్టైపెండ్‌తో పాటు పుస్తకాల కొనుగోలుకు ఒకేసారి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేస్తామని మంత్రి పేర్కొన్నారు.

-మిగతా 2 లో



## ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది

- అన్ని వర్గాలనూ మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- రేపు సరూర్‌నగర్‌లో యువ సంగ్రామ సదస్సు
- బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులసమావేశంలో కేటీఆర్

**హైదరాబాద్ జూలై 16, (నేటి దర్శిని)**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. అన్ని వర్గాలనూ మోసం చేసిన ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో యువ సంగ్రామ సదస్సును నిర్వహిస్తామని చెప్పారు. గురువారం హైదరాబాద్ నగరానికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాసంలో కేటీఆర్ సమీక్ష? సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ

-మిగతా 2లో

## మయన్మార్ తీరంలో ఘోర విషాదం..



2

- రెండు శరణార్థి పడవలు బోల్తా
- 500 మందికి పైగా గల్లంతు.. మృతి చెందినట్లు ఐరాస సంస్థల అంచనా
- రఖైన్ నుంచి బయలుదేరిన పడవలు.. ఎక్కువ మంది రోహింగ్యా ప్రయాణికులు
- బంగ్లాదేశ్ శరణార్థి శిబిరాల నుంచి వచ్చిన వారూ ఉన్నట్లు సమాచారం
- భారీ ప్రాణనష్టంపై ఐరాస ఆందోళన
- అండమాన్ సముద్రం, బంగాళాఖాతం మార్గం అత్యంత ప్రమాదకరమని హెచ్చరిక
- తొలి పడవలో 250 మంది.. రెండో పడవలో 280 మంది ప్రయాణికులు

## అమెరికా కంటే చైనాకే మొగ్గు..



2



## అవినీతి చేస్తే వేటే..

- మంత్రులు, అధికారులకు సీఎం విజయ్ హెచ్చరిక
- లంచాలు, అక్రమాలకు చోటు లేదు..
- ప్రజలకు జవాబుదారీ పాలనే ధ్యేయమన్న తమిళనాడు ముఖ్యమంత్రి
- ఆరోపణలపై సొంత పార్టీ నేతపైనే చర్యలు తీసుకున్న విజయ్
- అవినీతి నిర్మూలనకు ప్రజల సహకారం కోరిన సీఎం
- లంచం అడిగితే ఎదిరించండి.. ప్రజలకు విజయ్ భరోసా
- తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదని స్పష్టం

**న్యూఢిల్లీ**
తమిళనాడు ముఖ్యమంత్రి సీ జోసెఫ్ విజయ్ అవినీతిపై తన మంత్రులకు, ప్రభుత్వ యంత్రాంగానికి గట్టి హెచ్చరిక చేశారు. తన ప్రభుత్వంలో అవినీతి, లంచాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారికి ఎలాంటి రెండో అవకాశం ఉండదని గురువారం ఓ ప్రకటనలో స్పష్టంచేశారు. ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ అవినీతిపై జీరో టోలరెన్స్ విధానాన్ని మరోసారి ప్రకటించారు.ఇటీవల అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న తన పార్టీ చెంగల్పట్టు ఈస్ట్ జిల్లా సంయుక్త కార్యదర్శి వీరసామిని విజయ్ పార్టీ నుంచి బహిష్కరించడం సంచలనంగా మారింది. సోషల్ మీడియాలో లంచం తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చిన వీడియో వైరల్ కావడంతో.. రాజకీయ విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో పార్టీ ప్రాథమిక సభ్యత్వంతోపాటు అన్ని పదవుల నుంచి ఆయనను తొలగించారు. అనంతరం పోలీసులు కూడా ఆయనను అరెస్ట్ చేశారు. అయితే వీరసామి మాత్రం ఇదంతా

-మిగతా 2 లో



## నేడు క్యాబినెట్

- పంచాయతీల ఆర్థిక స్వయం ప్రతిపత్తికి ఆమోదం
- చట్ట సవరణతో పాత విధానం పునరుద్ధరణ
- సొంత ఆదాయం నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి
- ట్రెజరీ నిబంధనల్లో మార్పులకు నిర్ణయం
- సెక్షన్ 70(3) సవరణపై మంత్రివర్గ చర్చ
- స్థానిక సంస్థల ఆర్థిక బలోపేతమే లక్ష్యం
- రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో సమావేశం

**హైదరాబాద్ జూలై 16, (నేటి దర్శిని)**
రాష్ట్ర మంత్రివర్గం శుక్రవారం భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాయంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల ఆర్థిక స్వయం ప్రతిపత్తిని బలోపేతం చేయాలనే కీలకాంశంపై ప్రధానంగా చర్చించనున్నట్టు సమాచారం. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018లోని సెక్షన్ 70(3)కు సవరణకు సర్కారు సిద్ధమైందని సంబంధింత ఉన్నతా ధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫైల్‌ను పంచాయతీ రాజ్ శాఖ ఇప్పటికే సిద్ధం చేసింది. దీనికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు వచ్చే అన్ని నిధులను సమీప ప్రభుత్వ ట్రెజరీలోనే

-మిగతా 2లో



## నేలపై భర్త శవం.. రీల్స్ చూస్తున్న భార్య

- కర్ణాటకలో డాక్టర్ దారుణ హత్య
- ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న కొడుకు

**బెంగుళూరు**
కర్ణాటకలో ఒళ్లు గగుర్పొడిచే దారుణం జరిగింది. ధార్వాడ్‌లోని రంకా స్టెల్లో అపార్టుమెంట్‌లో ఉంటున్న డాక్టర్ ఎన్ని సార్లు ఫోన్ చేసినా సమాధానం ఇవ్వట్లేదని బంధువులు తలుపులు బద్దలు కొట్టి ఫ్లాట్‌లోకి వెళ్లారు. అప్పటికే డాక్టర్ కిరణ్ హెునన్నవార్ (45) నేల మీద విగతజీవిగా పడి ఉన్నారు. ఒళ్లంతా రక్తపు మరకలు, కత్తిపోట్లు ఉన్నాయి. మరో గదిలో ఆయన ఎనిమిదేండ్ల కొడుకు ఒంటినిండా కత్తి పోట్లే ఉన్నాయి. కానీ ఆ బాలుడు ఊపిరితో ఉండటంతో వెంటనే ప్రైవేట్ దవాఖాన

-మిగతా 2లో




## వర్షాకాల సమావేశాల్లో ఏడు బిల్లులు

4 లో

WWW.NETIDARSHINI.COM RNI NO: TGTEL/25/A0471 తెలుగు దిన పత్రిక సత్య శోధనే మా లక్ష్యం

# న్యూజిలాండ్‌లో భారీ భూకంపం..

- రిక్టర్ స్కేలుపై 5.9 తీవ్రత నమోదు
- తే అనావ్ సమీపంలో కంపించిన భూమి.. 40 కి.మీ. దూరంలో కేంద్రం
- తొలుత 6.3గా అంచనా.. తాజా విశ్లేషణలో 5.9గా నిర్ధారణ
- సౌత్ ఐలాండ్ పశ్చిమ తీరానికి సునామీ హెచ్చరికలు
- హెచ్చరికల నుంచి సలహాకు మార్పు.. తగ్గిన ముప్పు స్థాయి
- తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన
- సముద్రంలోకి వెళ్లొద్దు.. బీచ్‌లకు దూరంగా ఉండాలని పర్యాటకులకు పిలుపు




న్యూఢిల్లీ
న్యూజిలాండ్ లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై దాని తీవ్రత 5.9 గా నమోదైంది. సౌత్ ఐలాండ్ లోని 'తే అనావ్' పట్టణానికి సమీపంలో భూకంపం సంభవించడంతో అధికారులు తొలుత సునామీ హెచ్చరికలు జారీచేశారు. అయితే ఆ తర్వాత పరిస్థితిని సమీక్షించి ఆ హెచ్చరికను కేవలం సునామీ సలహాగా సవరించారు. తే అనావ్ పట్టణానికి ఉత్తరంగా దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.ప్రారంభంలో ఈ భూకంప తీవ్రతను 6.3 గా అంచనా వేసిన అధికారులు.. సౌత్ ఐలాండ్ పశ్చిమ తీర ప్రాంతాలైన మిల్‌ఫోర్డ్ సౌండ్ నుంచి పుయ్‌సెగర్ పాయింట్ వరకు సునామీ హెచ్చరికలు జారీచేశారు. అయితే ఖచ్చితమైన అంచనాల ఆధారంగా భూకంప తీవ్రతను 5.9గా నిర్ధారించి సునామీ హెచ్చరికను తగ్గించారు. ప్రస్తుతానికి సునామీ ముప్పు లేనప్పటికీ, న్యూజిలాండ్ జాతీయ అత్యవసర నిర్వహణ సంస్థ తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేసింది. తీర ప్రాంతాల్లో బలమైన, అసాధారణమైన అలల కదలికలు, అంచనా వేయలేని నీటి ఉప్పెనలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నది. ప్రజలు, పర్యాటకులు సముద్రంలోకి వెళ్లవద్దని, బీచ్‌లకు దూరంగా ఉండాలని సూచించింది.

# యూపీఎస్సీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

(మొదటి తరువాయి)

నిపుణులైన అధ్యాపకుల బృందంతో అన్ని సబ్జెక్టులపై సమగ్ర శిక్షణ అందించి సివిల్స్‌లో విజయం సాధించేలా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు స్త్రవఎఆర్బసఎఎఅతీఎశ్రీవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆషాఢ బోనాల ఉత్సవాల సందర్భంగా హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న "లిలి" తెలంగాణ బోనాలు--చేతివృత్తుల వస్తువుల ప్రదర్శన"లిలిలో ఏర్పాటు చేసిన బీసీ స్టడీ సర్కిల్ స్టాల్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్ ప్రచురించిన వార్షిక పుస్తకాలను ప్రముఖులకు అందజేయడంతో పాటు ప్రవేశాల సమాచార బ్రోచర్‌ను విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం వరుస ఉద్యోగ నోటిఫికేషన్లతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని, లక్ష్యసాధన కోసం పట్టుదలతో సిద్ధం కావాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బాలమాయాదేవి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శవపేటికలో ట్రంప్!

- అమెరికా--ఇరాన్ ఉద్రిక్తతల వేళ తీవ్ర వ్యాఖ్యలతో పోస్టర్
-ఖమేనీ మరణానికి ప్రతీకారం కోరుతున్న ఇరాన్ వర్గాలు
-యుద్ధ పరిణామాలతో అమెరికాపై పెరిగిన వ్యతిరేకత
-ట్రంప్ చిత్రంతో కూడిన హోర్డింగ్ అంతర్జాతీయ చర్చకు దారి
- టెహ్రాన్ వీధుల్లో కనిపించిన ఆగ్రహ సంకేతం




న్యూఢిల్లీ
పరస్పర దాడులు ఉధృతమైన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఒక నల్ల శవపేటికలో పడుకోబెట్టిన భారీ హోర్డింగ్ ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ప్రధాన ఎంగెలాబ్ స్కేర్‌లో వెలిసింది. కళ్లు మూసుకుని, జుట్టు చెదిరిపోయి పడుకుని ఉన్న ట్రంప్‌ను చూపిస్తున్న ఆ బిల్‌బోర్డుపై మేము ట్రంప్‌ను చంపుతాము అన్న వాక్యాలు రాసి ఉన్నాయి. ఇరాన్ తనపై హత్యాయత్నం చేసే అవకాశం ఉందని ట్రంప్ ప్రకటించిన కొద్ది రోజులకే ఈ బిల్‌బోర్డు ఏర్పాటు కావడం గమనార్హం.మాజీ సుప్రీం నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారం తీర్చుకోవాలని ప్రభుత్వానికి సన్నిహితులైన ఇరాన్ పిడివాదులు పిలుపునిస్తున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. యుద్ధం ప్రారంభమైన మొదటిరోజే మరణించిన ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు వారం రోజులపాటు కొనసాగాయి. ఈ సమయంలో అమెరికాపై ప్రజల్లో పేరుకుపోయిన ఆగ్రహం స్పష్టంగా కనిపించింది

# ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది

(మొదటి తరువాయి)

ఆడబిడ్డల నుంచి అన్నదాతల వరకు, విద్యార్థుల నుంచి నిరుద్యోగ యువత వరకు ఏ ఒక్కరికీ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, అవినీతి, స్కామ్‌లు, అక్రమాలు, అరాచకాలనే పాలనగా మార్చుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు, అనుసరిస్తున్న విధానాలు, సాగిస్తున్న పాలన ప్రజా కంటకంగా మారా యని విమర్శించారు. సీఎం చేయించుకున్న సర్వేలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన ప్రజా వ్యతిరేకత వ్యక్తమైందని వివరించారు. చివరికి యువత, నిరుద్యోగుల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం "యూత్ డిక్లరేషన్" పేరిట భారీ మోసం చేసిందన్నారు. వరంగల్ రైతు సభ అనంతరం, శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో యువత, విద్యార్థులతో భారీ యువజన సదస్సు నిర్వహించి కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ వైఫల్యాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు.

# నేడు క్యాబినెట్

(మొదటి తరువాయి)



జమ చేయాలనే నిబంధన ఉంది. దీని వల్ల పంచాయతీలు తమ సొంత ఆదాయాన్ని అవసరమైన సమయంలో వినియోగించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో స్థానిక సంస్థల ఆర్థిక స్వతంత్రతపై ప్రతికూల ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో వాటి సొంత ఆదాయంపై విధించిన పరిమితులను తొలగించి, పాత విధానాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతిపాదిత సవరణ ప్రకారం గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ట్రెజరీ ఖాతాలో కాకుండా నేరుగా గ్రామ పంచాయతీ బ్యాంకు ఖాతాలోనే జమ చేసే అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు క్యాబినెట్‌లో చర్చించి, ఆమోదం తెలపనున్నట్టు సమాచారం.

# బోనమెత్తిన గోల్కొండ

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యేలు దానం నాగేందర్, నవీన్ యాదవ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల, అడిషనల్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ఆలయ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలి : మంత్రి కొండా సురేఖ

రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. తొలి(బంగారు) బోనం సమర్పించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. 1813 సంవత్సరంలో కలరా, ప్లేగు వ్యాధులు ప్రబలిన సమయంలో ప్రజలు అమ్మవారిని ప్రార్థించగా, వ్యాధి తగ్గుముఖం పట్టిందనీ.. అప్పటి నుంచి ఈ బోనాల ఉత్సవం వైభవంగా కొనసాగుతోందని గుర్తు చేశారు. బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయించిందని, తెలంగాణను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు.

ఐక్యతకు నిదర్శనం బోనాలు

గోల్కొండ బోనాలకు ఘనమైన చరిత్ర ఉందని, ఇవి తెలంగాణ సంస్కృతికి, హిందూ-ముస్లింల ఐక్యతకు నిదర్శనమని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం విషయంలో పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. జంట నగరాల్లోని అన్ని దేవాలయాల్లోనూ బోనాలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులను మంజూరు చేశారని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోలీసు శాఖ నిరంతరం నిఘా ఉంచి శాంతిభద్రతలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

పోతురాజుల విన్యాసాలు

జాతరలో భాగంగా పోతురాజుల విన్యాసాలు, కళాకారుల ప్రదర్శనలు సందర్శకులను అబ్బురపరిచాయి. వేల సంఖ్యలో జనం తరలిరావడంతో గోల్కొండ కోట జనసంద్రమైంది. శివసత్తుల పూనకాలు, డప్పు దరువులతో కోట పరిసరాలు మారుమోగాయి.

పుస్తకావిష్కరణ -- చెక్కు పంపిణీ

ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ రూపొందించిన 'బోనాలు' పుస్తకాన్ని మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం దేవస్థానానికి సంబంధించిన చెక్కును ఈవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి, ఆర్డీవో రామకృష్ణ, ఆలయ ఈవో వసంత, తహసిల్దార్ ప్రవీణ్, నయీముద్దీన్, విద్యుత్, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్, పోలీస్, ఫైర్, రెవిన్యూ, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అమెరికా కంటే చైనాకే మొగ్గు..

-ప్యూ సర్వేలో ఆసక్తికర అంశాలు
- 36 దేశాల్లో సర్వే.. 25 దేశాల ప్రజల అభిప్రాయం చైనా వైపు
- ట్రంప్ కంటే జిన్‌పింగ్‌కే అధిక ఆదరణ.. సర్వేలో వెల్లడి
- చైనా పట్ల పెరుగుతున్న సానుకూలత.. అమెరికాపై తగ్గుతున్న విశ్వాసం
- స్వేచ్ఛా హక్కుల్లో అమెరికాకు ఆధిక్యం.. జోక్యం విషయంలో చైనాకు మద్దతు
- యూరప్ దేశాల్లోనూ చైనా వైపు పెరుగుతున్న ఆసక్తి
- భారత్, జపాన్, దక్షిణ కొరియా సహా ఆరు దేశాలే అమెరికా అనుకూలం



హైదరాబాద్
భూతల స్వర్గంగా పిలువడే అమెరికాను ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. స్వేచ్ఛా, స్వాతంత్రాలకు పెట్టింది పేరైనా అమెరికాను సందర్శించాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. లేటెస్ట్ టెక్నాలజీ, స్వేచ్ఛాయుతమైన జీవనం వంటి పలు కీలక అంశాల్లో ముందుండే యూఎస్‌ని మెజార్టీ ప్రజలు ఇష్టపడుతుంటారు.
కానీ, నేడు పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారిపోయాయి. అమెరికా కంటే చైనానే ఎక్కువ మంది ఇష్టపడున్నారని ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో తేలడం ఆశ్చర్యానికి గురి చేసింది. అంతేకాదు ప్రపంచంలో సూపర్ పోలీస్‌గా వెలుగొందుతూ పెద్దన్న పాత్ర పోషిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కంటే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కే ఎక్కువ ప్రజాధరణ లభించడం మరో విశేషం.
ట్రంప్ కంటే జిన్‌పింగ్‌కే అత్యధిక ప్రజాదరణ..
వివరాల్లోకి వెళ్తే..ప్యూ రీసెర్చ్ సెంటర్ ఇటీవల కొత్తగా నిర్వహించిన తాజా గ్లోబల్ సర్వేలో అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ కంటే, చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది అభిమానాన్ని పొందినట్లు వెల్లడైంది. అమెరికా కేంద్రంగా పనిచేసే ఈ నిష్పక్షపాత సంస్థ వెల్లడించిన ఫలితాల ప్రకారం..36 దేశాల్లో సర్వే చేపట్టగా 25 దేశాల్లోని ప్రజలు అమెరికా కంటే చైనాను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అలాగే 22 దేశాలలో షి జిన్‌పింగ్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కంటే ఎక్కువ ప్రజాదరణ ఉందని తేలింది. అనేక దేశాలలో చైనా పట్ల సానుకూల అభిప్రాయాలు రోజు రోజుకు రికార్డు స్థాయికి పెరుగుతుండగా.. మరోవైపు అమెరికా పట్ల సదాభిప్రాయాలు క్షీణించాయి. సాధారణంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా నాయకుడు షీ జిన్‌పింగ్ ఇద్దరిపైనా ప్రజలు తక్కువ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అయినప్పటికీ ట్రంప్ కంటే జిన్‌పింగే ఎక్కువ స్కోరు సాధించారు. వ్యక్తిగత స్వేచ్ఛలను చైనా కంటే అమెరికానే ఎక్కువగా గౌరవిస్తుందని సర్వేలో పాల్గొన్న ప్రజలు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఇతర దేశాల వ్యవహారాలలో అమెరికా కంటే చైనా తక్కువగా జోక్యం చేసుకుంటుందని బలంగా నమ్ముతున్నారు. ప్యూ సంస్థ ఫిబ్రవరి, మే నెలల మధ్య 36 దేశాలలో 42,000 మందికి పైగా ప్రజలను సర్వే చేసి ఈ వివరాలను వెల్లడించింది.
యూరప్ చూపు చైనా వైపు..
చైనా వైపు మొగ్గు చూపిన దేశాలలో స్పెయిన్, ఇండోనేషియా, ఇటలీ, గ్రీస్, కెనడా ఉన్నాయి. కేవలం ఆరు దేశాలు మాత్రమే అమెరికాకు మద్దతుగా నిలిచాయి. వీటిలో చాలా వరకు అమెరికాకు బలమైన మిత్ర దేశాలుగా ఉన్నవే కావడం గమనార్హం. అవి వరుసగా పోలాండ్, ఫిలిప్పీన్స్, దక్షిణ కొరియా, భారతదేశం, జపాన్, ఇజ్రాయెల్. అలాగే మరో 20 దేశాలలో అమెరికా పట్ల అనుకూల అభిప్రాయం ఇటీవలి కాలంలో స్థిరంగా తగ్గుతూ వస్తోందని కూడా సర్వేలో తేల్చారు. అదే సమయంలో చైనా పట్ల అనుకూల అభిప్రాయం పెరుగుతూ వస్తోందని కూడా ఆ సంస్థ గుర్తించింది.

# మయన్మార్ తీరంలో ఘోర విషాదం..

- రెండు శరణార్థి పడవలు బోల్తా
- 500 మందికి పైగా గల్లంతు.. మృతి చెందినట్లు ఐరాస సంస్థల అంచనా
- రఖైన్ నుంచి బయలుదేరిన పడవలు.. ఎక్కువ మంది రోహింగ్యా ప్రయాణికులు
- బంగ్లాదేశ్ శరణార్థి శిబిరాల నుంచి వచ్చిన వారూ ఉన్నట్లు సమాచారం
- భారీ ప్రాణనష్టంపై ఐరాస ఆందోళన
- అండమాన్ సముద్రం, బంగాళాఖాతం మార్గం అత్యంత ప్రమాదకరమని హెచ్చరిక
- తొలి పడవలో 250 మంది.. రెండో పడవలో 280 మంది ప్రయాణికులు



న్యూఢిల్లీ
ప్రాణాలకు రక్షణ, మెరుగైన జీవన పరిస్థితుల కోసం శరణార్థులు ప్రమాదకర స్థితిలో సముద్ర ప్రయాణాలు చేస్తున్నారు. ఈ క్రమంలో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల శరణార్థులతో వెళ్లిన రెండు పడవలు మయన్మార్ తీరం లో బోల్తాపడి ఉండవచ్చని ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థలు తెలిపాయి. ఆ పడవల్లో మొత్తం 500 మంది ఉన్నారని, వారంతా మరణించి ఉండవచ్చని పేర్కొన్నాయి.ప్రాథమిక సమాచారం ఆధారంగా ఈ రెండు పడవలు జూన్ చివరలో మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రం నుంచి బయలుదేరాయని, వాటిలో ఎక్కువ మంది రోహింగ్యా జాతికి చెందిన ప్రయాణికులేనని అంతర్జాతీయ వలస సంస్థ, ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ సంయుక్త ప్రకటనలో తెలిపాయి. బంగ్లాదేశ్‌లోని శరణార్థి శిబిరాల నుంచి వచ్చిన కొందరూ ఆ పడవల్లో ఉన్నట్టు సమాచారం. ఈ ఘటనల్లో 500 మందికిపైగా మృతి చెందినట్టు భావిస్తున్నామని పేర్కొన్నాయి.అయితే ఈ ఘటనలు, మృతుల సంఖ్యపై ఇంకా అధికారికంగా ధ్రువీకరణ రాలేదని, అయినా భారీగా ప్రాణనష్టం జరిగి ఉండవచ్చన్న అంశంపై యూఎన్‌హెచ్‌సీఆర్, ఐఓఎమ్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నాయని సంయుక్త ప్రకటనలో ఆ సంస్థలు పేర్కొన్నాయి. 2025లో అండమాన్ సముద్రం, బంగాళాఖాతంలో దాదాపు 900 మంది రోహింగ్యా శరణార్థులు అదృశ్యమయ్యారు లేదా ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్యసమితి తెలిపింది. దాంతో ఈ సముద్ర మార్గం ప్రపంచంలోనే వలసదారులు, శరణార్థులకు అత్యంత ప్రమాదకర మార్గంగా మారిందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. ఐక్యరాజ్యసమితి సంస్థల సమాచారం ప్రకారం.. తొలి పడవ బయలుదేరిన కొద??దిసేపటికే దానితో సంబంధం తెగిపోయింది. అందులో దాదాపు 250 మంది ఉన్నారు. 280 మందితో ప్రయాణించిన రెండో పడవ జూలై 8న మయన్మార్‌లోని ఇరావడీ తీరంలో బోల్తాపడి ఉండొచ్చని భావిస్తున్నారు. సాధారణ నౌకాయాన కాలం ముగిసిన తర్వాత ఈ ప్రయాణాలు జరిగాయని, ఆ సమయంలో సముద్ర పరిస్థితులు సాధారణంగా మరింత ప్రమాదకరంగా ఉంటాయని ప్రకటనలో ఐరాస తెలిపింది. 2026లో కూడా రోహింగ్యా శరణార్థులు, బంగ్లాదేశ్ పౌరులు కలిపి దాదాపు 300 మంది అండమాన్ సముద్రం, బంగాళాఖాతంలో అదృశ్యమైనట్టు సమాచారం అందిందని యూఎన్‌హెచ్‌సీఆర్, ఐఓఎమ్ తెలిపాయి.

# నేలపై భర్త శవం.. రీల్స్ చూస్తున్న భార్య

(మొదటి తరువాయి)



తరలించారు. అదే గదిలో హెునన్నవార్ భార్య డాక్టర్ ప్రియాంక రీల్స్ చూస్తోందని బంధువులు తెలిపారు.
కుటుంబ కలహాలే కారణమా..?
పోలీసు వివరాల ప్రకారం.. హెునన్న వార్ అనస్థీషియాలజిస్ట్. ప్రియాంక కంటివైద్య నిపుణురాలు. మంగళవారం నుంచే హెునన్నవార్ బంధువుల ఫోన్లు లిఫ్ట్ చేయట్లేదు. బంధువులు వచ్చి ఫ్లాట్ తలుపులు తెరిచి చూడగా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. కుటుంబ కలహాలతో ప్రియాంకనే భర్తను హత్య చేసి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

# అవినీతి చేస్తే వేటే..

(మొదటి తరువాయి)



పతిపక్షాల కుట్ర అని ఆరోపిస్తున్నాడు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం పోలీస్ విచారణ జరుగుతోంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచే పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇస్తున్న విజయ్.. అవినీతిపై రాజీపడబోమనే సంకేతాన్ని వరుస చర్యల ద్వారా ఇస్తున్నారు. ప్రజల సహకారంతోనే అవినీతిని పూర్తిగా నిర్మూలించగలమని ఆయన పదేపదే చెబుతున్నారు. ఈ క్రమంలో మొన్న కరూర్‌లో ఇటీవల నిర్వహించిన ప్రజాసభలో మాట్లాడుతూ.. తన ప్రభుత్వంలో అవినీతి, లంచాలు, అధికార దుర్వినియోగానికి ఏమాత్రం తావుండబోదని తేల్చిచెప్పారు. 'ఎవరైనా లంచం అడిగితే 'ఇవ్వను' అని చెప్పండి. మీ వెంటే నేను ఉంటాను. అయినా ఒత్తిడి చేస్తే ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్న విజయ్ మా వెన్నంటి ఉన్నారని ధైర్యంగా చెప్పండి' అంటూ ప్రజలకు భరోసా ఇచ్చారు. అవినీతి, లంచాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టంచేశారు. ఇక అవినీతి నిర్మూలన కోసం విజయ్ ప్రభుత్వం ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.



# అన్నదాతకు కన్నీటి గాధ

**మిడ్జిల్, జూలై 16, (నేటి దర్శిని ప్రతినిధి ):** ఆకాశం మబ్బులతో కనిపిస్తున్నా చినుకు మాత్రం జాడ లేకపోవడంతో మిడ్జిల్ మండలంలోని అన్నదాతల ఆశలు అడియాశలవుతున్నాయి. భారీ ఆశలతో పత్తి, కంది, మొక్కజొన్న, మినుము, సాగు చేపట్టిన రైతులు ఇప్పుడు వర్షాభావంతో తీవ్ర ఆందోళనలో ఉన్నారు. గతేడాది పత్తికి లభించిన గిట్టుబాటు ధర, ఈ ఏడాది ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరపై నమ్మకంతో రైతులు పెద్ద ఎత్తున పత్తి సాగు చేశారు. ఎకరాకు రూ.20 వేల వరకు పెట్టుబడి పెట్టి భూములను సిద్ధం చేసి విత్తనాలు వేసినా, గత మూడు వారాలుగా సరైన వర్షాలు లేకపోవడంతో చాలా పొలాల్లో మొక్కలు నేల వాలుతున్నాయి మరికొన్ని పొలాల్లో విత్తనాలు నేలలోనే ఉండిపోయాయి. మొలకెత్తిన చోట్ల కూడా పత్తి మొక్కలు ఎండుముఖం పడుతున్నాయి. వర్షాలు కురవకపోవడంతో అనేక మంది రైతులు రెండో, మూడోసారి తిరిగి విత్తనాలు వేశారు. దీంతో ఇప్పటికే చేసిన పెట్టుబడికి అదనంగా వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. చేతిలో డబ్బులు లేక అప్పులు చేసి సాగు చేస్తున్న రైతులు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని .

**బోరుబావుల నీరూ చాలడం లేదు...**

మొలకలను కాపాడుకునేందుకు రైతులు బోరుబావుల ద్వారా నీరు అందించే ప్రయత్నం చేస్తున్నా, భూగర్భ జలాలు తగ్గిపోవడంతో ఆ ప్రయత్నాలు కూడా ఫలించడం లేదు. ఈదురుగాలులు, తరచూ విద్యుత్ అంతరాయాలు, తెగుళ్ల భయం రైతులను మరింత కలవరపెడుతున్నాయి. మరి కొంతమంది ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీరు అందించిన సరిపోవడం లేదు.ఆషాఢం నెలలోనైనా మంచి వర్షాలు కురుస్తాయని ఆశించిన రైతులకు నిరాశే ఎదురవుతోంది. పెట్టిన పెట్టుబడి తిరిగి వస్తుందో లేదో తెలియని పరిస్థితిలో రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా మంచి వర్షాలు కురిసి పత్తి పంట గట్టెక్కాలని దేవుళ్లను ప్రార్థిస్తున్నారు. కొన్నిచోట్ల కప్పలను పూజిస్తున్నారు.

**'వాన పడకపోతే భారీ నష్టమే'**

ప్రస్తుత పరిస్థితుల్లో మరో వారం రోజుల పాటు సరైన వర్షాలు లేకపోతే పత్తి పంటకు తీవ్ర నష్టం తప్పదని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు అవసరమైన సలహాలు, సహాయక చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి 20 న ధర్నా

- కరపత్రాల విడుదల
- విజయవంతం చేయాలని పిలుపు



**ఆమనగల్లు,జులై16(నేటి దర్శిని):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులను నిర్లక్ష్యం చేస్తూ వారి సంక్షేమాన్ని విస్మరించాయని ఆరోపిస్తూ 20న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త ధర్నాలు విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును బలోపేతం చేసి, కార్మికుల సంక్షేమ నిధులను పారదర్శకంగా వినియోగించాలని, కార్మికులపై విధించిన వెల్ఫేర్ సెస్ ను రూ. 12 నుంచి రూ.54 కు పెంచిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రమాద మరణ పరిహారాన్ని రూ.2 లక్షల నుంచి ఐదు లక్షలకు పెంచాలని, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ. 6000 పెన్షన్,పిల్లల చదువులకు స్కాలర్ షిప్ లు ,గృహ వసతి, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని, వెల్ఫేర్ బోర్డులో ఉన్న 13వేల కోట్ల నిధులను పూర్తిగా కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని, ఇసుక లేని పరిస్థితుల్లో ఉపాధి కోల్పోతున్న నిర్మాణ కార్మికులకు వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించాలని అర్హులైన ప్రతి నిర్మాణ కార్మికుడి కి 15 రోజుల్లోగా లేబర్ కార్డు జారీ చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 20న జరిగే ధర్నాలు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్,మండల గౌరవ అధ్యక్షులు సురేందర్,యాదయ్య, ముక్కరి కృష్ణయ్య, నాగిళ్ల యాదయ్య, మైసయ్య,జంగయ్య, మీసాల లక్ష్మయ్య, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కుంట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన




- జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్

**మిడ్జిల్, జూలై 16, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** పోలీస్ స్టేషన్ పనితీరుపై సమీక్ష, ప్రజలకు సత్వర, పారదర్శక పోలీసు సేవలు అందించడమే లక్ష్యమని సూచన మహబూబ్‌నగర్ జిల్లా సీసీ కుంట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నమోదైన పెండింగ్ కేసుల పురోగతి, దర్యాప్తు స్థితి, గ్రేవ్ కేసుల విచారణ, నాన్-గ్రేవ్ కేసుల పరిష్కారం, వారెంట్ల అమలు, పెండింగ్ పిటిషన్లు, కోర్టు ట్రయల్‌లో ఉన్న కేసులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ సమీక్షించారు. ప్రతి కేసును వేగవంతంగా, నాణ్యమైన దర్యాప్తుతో పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అలాగే నేరాల నియంత్రణకు బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, గ్రామాల వారీగా అనుమానాస్పద వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచాలని, పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ, ఆర్థిక మోసాల బారిన పడకుండా గ్రామస్థులను అప్రమత్తం చేయాలని సూచించారు.ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునికి సత్వర సేవలు అందించాలని, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా నమోదు చేసి నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఎస్పీ తెలిపారు. స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణను కూడా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి నేరస్థులకు శిక్ష పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలతో ఛార్జిషీట్లు దాఖలు చేయాలని, ప్రజల్లో పోలీసులపై మరింత విశ్వాసం పెరిగేలా సేవలందించాలని సీసీ కుంట ఎస్ఐకి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సీసీ కుంట ఎస్ఐ కృష్ణ ఓబుల్ రెడ్డి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆమనగల్లు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా రామాంజనేయులు ఎన్నిక



**ఆమనగల్లు,జులై16(నేటి దర్శిని):** ఆమనగల్లు పట్టణంలో గురువారం విశ్వబ్రాహ్మణ,వడ్రంగి సంఘాల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల బరిలో నాగోజు రామాంజనేయులు, గన్నోజు వెంకటాచారి, చేన్నోజు పుల్లయ్యచారి, లు పోటీ చెయ్యగా నాగోజు రామాంజనేయులు గెలుపొందారు.ఈ ఎన్నికలు మాజీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ తల్లోజు విజయ్ కృష్ణ, ఎన్నికల కమిటీ సభ్యులు టి వెంకటయ్య చారి,కే నాయనా చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆమనగల్లు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన రామాంజనేయులు తో మాజీ కౌన్సిలర్ విజయ్ కృష్ణ ఇతర సభ్యులతో కలిసి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. నా విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలను రామాంజనేయులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జంగయ్య చారి, యాదగిరి,అశోక్, సంతోష్, శ్రీనివాసాచారి ,శేఖర్, మాధవాచారి, బ్రహ్మం ,విష్ణు,సురేష్,రాజు,జీవన్,గన్నోజు మల్లేష్,సంఘ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యాదగిరి కుమార్తె మాన్విక జన్మదిన వేడుకలు

- పాల్గొన్న జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి





**తలకొండపల్లి, జులై 16, (నేటి దర్శిని):** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కల్వకోలు యాదగిరి పెద్ద కుమార్తె. మాన్విక జన్మదిన వేడుకల్లో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని. మాన్విక తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి. మాన్విక ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో. ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిలాల్. జిల్లా జర్నల్ సెక్రటరీ గోరేటి నర్సింహ. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్. జర్నలిస్ట్ విష్ణువర్ధన్ యాదవ్. విజయ్ యాదవ్. జూలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్. వెంకట్రావు పేట సర్పంచ్ ఇమ్మడి మహేష్. బిజెపి సీనియర్ నాయకులు. సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. శానమోని పాండు. శేఖర్ రెడ్డి. నీలకంఠ పాండు. పద్మ అనిల్. హరికాంత్. మల్లేష్ గౌడ్. శేఖర్ చారి. తిరుమణి రాఘవేందర్ గౌడ్. బూత్ అధ్యక్షుడు రాము. అక్బర్. అయిలు ఆంజనేయులు గౌడ్. వెంకటాపురం బూత్ అధ్యక్షుడు శివ. తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**ఆమనగల్లు,జులై16(నేటి దర్శిని):** ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు బాధితుకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం వర్తించని అనారోగ్యం బారిన పడుతున్న ప్రతి ఒక్కరూ తమ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పేద ప్రజల ఆరోగ్య పరిరక్షనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.10 లక్షలకు పెంచడంతోపాటు, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, విజయ్ రాథోడ్, హరిలాల్, నరసింహ, రాములు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మా ప్రయోజనాలకు

# భంగం కలిగితే ఊరుకోం..

**అమెరికాకు ఇరాన్ హెచ్చరిక**

**న్యూఢిల్లీ జూలై 16, (నేటి దర్శిని)**

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మళ్లీ భగ్గుమన్నాయి. వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధి లో ఇరుదేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నది. తాజాగా ఇరాన్‌పై రెండో విడత వైమానిక దాడులు నిర్వహించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈ దాడులతో పశ్చిమాసియా లో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అమెరికా కాలమానం ప్రకారం..గురువారం తెల్లవారుజామున ఈ దాడులు జరిపినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో వెల్లడించింది."హర్మూజ్ జలసంధి గుండా స్వేచ్ఛగా ప్రయాణించే నౌకలకు ముప్పుగా పరిణమించిన ఇరాన్ సైనిక సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిపాం" అని పేర్కొన్నది. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక శాంతి ఒప్పందం పూర్తిగా విఫలమైనట్లు స్పష్టమవుతోంది. ఈ దాడులకు ముందు ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బేకర్ ఖలీబాఫ్ అమెరికాకు తీవ్ర హెచ్చరికలు జారీచేశారు.



హర్మూజ్ జలసంధిలో ఇరానియన్ల ఆధిపత్యాన్ని కొనసాగించడం తమ జాతీయ భద్రతలో భాగమని ఆయన స్పష్టం చేశారు. శత్రువులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించడానికి తాము ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని ఖలీబాఫ్ చెప్పారు. ఖలీబాఫ్ విడుదల చేసిన ప్రకటనలో అమెరికా తన స్వప్రయోజనాల కోసం ఇరాన్‌ను దెబ్బతీయడానికి ఎల్లప్పుడూ ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. యుద్ధం లేదా శాంతి చర్చల సమయంలో ఇరాన్ తన జాతీయ ప్రయోజనాలు, భద్రత, వాస్తవికత, దీర్ఘకాలిక వ్యూహం ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. "మేము యుద్ధాన్ని కోరుకోము. కానీ మా జాతీయ భద్రత, ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఎల్లప్పుడూ యుద్ధానికి సిద్ధంగా ఉంటాం" అని ఆయన వ్యాఖ్యానించారు. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు దౌత్యం, చర్చలు సమాంతరంగా కొనసాగాలని ఖలీబాఫ్ అభిప్రాయపడ్డారు. ఇటీవల జూన్ 18న ఇరాన్, అమెరికా మధ్య లెబనాన్ సహా అన్ని సరిహద్దులలో యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం.. 60 రోజుల్లో తుది ఒప్పందంపై చర్చలు జరగాల్సి ఉంది. ఈ ఒప్పందంపై ఖలీబాఫ్ మాట్లాడుతూ.. "ఒప్పందంలోని నిబంధనలను గౌరవించి, అమలు చేసినప్పుడే దానికి అర్థం ఉంటుంది. ఒకవేళ ఈ ఒప్పందం ద్వారా ఇరాన్‌కు ప్రయోజనం కలగనప్పుడు, దానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం మాకు లేదు" అని స్పష్టంచేశారు. అయితే గత కొన్ని రోజులుగా ఇరుదేశాల సైనిక బలగాల మధ్య ఘర్షణలు చోటుచేసుకోవడంతో ఈ శాంతి ఒప్పందం ప్రమాదంలో పడింది. తాజాగా అమెరికా రెండో విడత దాడులు నిర్వహించడంతో ఈ ఒప్పందం పూర్తిగా నీరుగారిపోయినట్లయింది. ఈ పరిణామాలతో హర్మూజ్ జలసంధి కేంద్రంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి.

# వర్షాకాల సమావేశాల్లో ఏడు బిల్లులు

**ఐదు కొత్త బిల్లులు ఆమోదం కోసం జాబితా చేసిన కేంద్రం**

**న్యూఢిల్లీ జూలై 16, (నేటి దర్శిని)**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న బిజినెస్ లిస్ట్‌ను లోక్‌సభ సెక్రెట రీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ గురువారం విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కొత్త బిల్లులను ప్రవేశపెట్టనుంది. వీటితో ఇప్పటికే లోక్‌సభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులను కూడా ఆమోదించుకునేందుకు జాబితా చేసింది. విదేశీ విరాళాల నియంత్రణ (ఎఫ్‌సీఆర్ఏ) సవరణ బిల్లును ఈ సమావేశాల్లో చర్చించి.. ఆమోదం తెలపనుంది. ఉభయ సభల సంయుక్త కమిటీ పరిశీలనలో ఉన్న 'వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ బిల్లు'ను కూడా ఆమోదించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆదాయపన్ను సవరణ బిల్లు (ఆర్డినెన్స్ స్థానంలో), సుప్రీం కోర్టు (న్యాయమూర్తులు సంఖ్య) సవరణ బిల్లు (ఆర్డినెన్స్ స్థానంలో), జనన, మరణాల రిజిస్ట్రేషన్ సవరణ బిల్లు, జాతీయ గౌరవానికి అవమానాలను నివారించే (సవరణ) బిల్లు, సూక్ష్మ, చిన్న అండ్ మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి (సవరణ) బిల్లు వంటి కొత్త బిల్లులను కూడా ఈ సమావేశాల్లో తీసుకురానుంది. సుప్రీంకోర్టు



న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచేందుకు చట్ట సవరణ చేయనుంది. గ్లోబల్ మార్కెట్ ఒడిదుడుకుల నేపథ్యంలో ఆదాయపు పన్ను చట్టంలో సవరణలు చేపట్టనుంది. జనన, మరణాల ఆలస్యం రిజిస్ట్రేషన్ల నిబంధనలను మరింత కఠినతరం చేయనుంది. జాతీయ గౌరవానికి భంగం కలిగించడాన్ని నిరోధించే చట్టానికి మరికొన్ని సవరణలు చేయనుంది. ఎంఎస్‌ఎంఈ రంగంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఆలస్యపు చెల్లింపుల పరిష్కారం కోసం సవరణలు చేయనుంది. రాష్ట్రాలు సొంతంగా ఎంఎస్‌ఎంఈ ఫెసిలిటేషన్ కౌన్సిళ్లను ఏర్పాటు చేసుకునేలా చట్ట సవరణ చేయనుంది. ఆగస్టు 13 తో ఈ వర్షాకాల సమావేశాలు ముగుస్తాయి.

**ఎంపీలకు సరికొత్త మార్గదర్శకాలు**

వర్షాకాల సమావేశాల్లో ఎంపీల కోసం సరికొత్త మార్గదర్శకాలను లోక్‌సభ సచివాలయం జారీ చేసింది. ముఖ్యంగా సభలో ప్రజాప్రతినిధుల వ్యక్తిగత గోప్యతను కాపాడటంతో పాటు పార్లమెంటు అంతర్గత భద్రతను మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా.. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలపై సచివాలయం పూర్తిస్థాయి ఆంక్షలు విధించింది. సభా రికార్డులకు భిన్నంగా రహస్యంగా చిత్రాలు తీయడం, వీడియోలు రికార్డ్ చేయడం వంటి అనధికారిక చర్యలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. డిజిటల్ భద్రతా ప్రమాణాల దృష్ట్యా సభలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. నూతన ఆదేశాల ప్రకారం.. సభలోకి స్మార్ట్ వాచీలు, స్మార్ట్ కళ్లద్దాలు, పెన్ కెమెరాల వంటి ఎలాంటి నిఘా ఆధారిత గ్యాడ్జెట్లనూ అనుమతించరు. పార్లమెంట్ ఆవరణలో ధర్నాలు, రాజకీయ నిరసనలు చేపట్టడంపై పూర్తి నిషేధం విధించారు. అలాగే సభా సమయాన్ని, వాతావరణాన్ని దెబ్బతీసేలా ప్లకార్డులు ప్రదర్శించడం, ఆయుధాలు తీసుకురావడం వంటి చర్యలను పూర్తిగా నిరాకరించారు. వీటితో పాటు పార్లమెంటు పరిధిలో ఎలాంటి మతపరమైన కార్యక్రమాలు లేదా పూజలు నిర్వహించకూడదని స్పష్టం చేస్తూ, సభా మర్యాదలను, శాంతిభద్రతలను కాపాడేందుకు ఎంపిలందరూ సహకరించాలని లోక్‌సభ సచివాలయం కోరింది.

## గత 225 ఏళ్లలో.. ఢిల్లీలో 89 శాతం

# తగ్గిన యమునా నది ప్రవాహం

**న్యూఢిల్లీ జూలై 16, (నేటి దర్శిని)**

దేశ రాజధాని ఢిల్లీలో యమునా నది ప్రవహిస్తున్న విషయం తెలిసిందే. అయితే గడిచిన రెండు శతాబ్దాల్లో యమునా నది ప్రవాహం, వెడల్పు తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన జియోగ్రఫీ శాఖ, భోపాల్‌లోని సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ దీనిపై ఓ నివేదికను రిలీజ్ చేసింది. ఒకవైపు ఢిల్లీ నగరం విస్తరిస్తుండగా, యమునా నది మాత్రం ఆ సిటీ సమీపంలో క్షీణిస్తున్నట్లు పేర్కొన్నారు. 1799 నాటి మ్యాప్ ఆధారంగా ఈ అంచనా వేశారు. శాటిలైట్ ఇమేజ్‌లు, చారిత్రక రికార్డులను అధ్యయనం చేశారు. గడిచిన 225 ఏళ్లలో యమునా నది ఢిల్లీ సమీపంలో 68 శాతం తన వెడల్పును కోల్పోయిందని, ఇక సిటీకి ఆ నది ద్వారా చేరుతున్న నీరు కూడా 89 శాతం



తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు.తాజేవాలా, ఓక్లా, వజీరాబాద్, ఐటీవో వద్ద బ్యారేజీలను నిర్మించడం వల్ల ఢిల్లీ చేరే నీటి సామర్థ్యం తగ్గినట్లు తేల్చారు. మరో వైపు నగరంలో వేగంగా జనాభా పెరగడం కూడా ఓ కారణంగా భావిస్తున్నారు. 19వ శతాబ్దం ఆరంభంలో కేవలం రెండు లక్షలు ఉన్న ఢిల్లీ జనాభా.. ఇప్పుడు 2.15 కోట్లకు చేరుకున్నట్లు స్టడీలో తెలిపారు. దీంతో భూమి, నీటి కోసం ఢిల్లీలో డిమాండ్ పెరిగిపోయిందన్నారు. డెవలప్మెంట్ ప్రాజెక్టుల కోసం కొండల్ని తొవ్వడం వల్ల.. బఫర్ జోన్లుగా ఉండే సుమారు 45 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణ ప్రాంతం ఇప్పుడు నీటి కొరతతో బాధపడుతోంది. యమునా నది మధ్య భాగంలో ఇసుకతో నిండిన ప్రాంతం 1985లో సుమారు 20 చదరపు కిలోమీటర్లు ఉండేదని, కానీ 2020 నాటికి ఆ విస్తీర్ణం 4 చదరపు కిలోమీటర్లకు చేరుకున్నట్లు తెలిపారు. దీని వల్ల పర్యావరణ అసమతుల్యత ఏర్పడినట్లు రిపోర్టులో చెప్పారు. భవిష్యత్తులో వరద ముప్పు నుంచి నగరాన్ని కాపాడుకోవాలంటే, యమునా నది సహజ ప్రవాహాన్ని పెంచాలన్న అభిప్రాయాన్ని పరిశోధకులు వ్యక్తం చేశారు.

## బాబ్ అల్-మండెబ్ మూసివేత?

**టెహ్రాన్: జూలై 16, (నేటి దర్శిని)**




ఇప్పటికే హెర్మూజ్ జలసంధి మూసివేతతో చమురు, గ్యాస్ దిగుమతులు నిలిచిపోయి ప్రపంచ దేశాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్న క్రమంలో అగ్రరాజ్యంపై మరింత ఒత్తిడి పెంచేందుకు ఇరాన్ మరో అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఒక వేళ అమెరికా కనుక ఇరాన్ విద్యుత్ మౌలిక సదుపాయాలపై దాడి చేస్తే ఎర్ర సముద్ర చమురు మార్గాన్ని మూసివేసేందుకు సిద్ధంగా ఉండాలని యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులను కోరింది.ఇది ప్రపంచ ఇంధన సరఫరాలకు మరింత తీవ్రమైన ముప్పును కలిగిస్తుందని మూడు వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ పేర్కొంది. ఇప్పటికే ఈ ఆలోచనపై ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకత్వం చర్చలు జరిపి, ఆ సందేశాన్ని హౌతీ మిత్రపక్షాలకు చేరవేర్చిందని రెండు సీనియర్ ఇరాన్ వర్గాలు, ఈ అంశంతో సంబంధం ఉన్న మరో వర్గం వెల్లడించినట్లు రాయిటర్స్ తెలిపింది.

## టీఎంసీ మరో రాజ్యసభ ఎంపీ రాజీనామా

**న్యూఢిల్లీ జూలై 16, (నేటి దర్శిని)**



తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధి నాయకురాలు మమతా బెనర్జీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన నటి కోయెల్ మల్లిక్ గురువారం తన ఎంపీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను ఢిల్లీలో కలిసిన వెంటనే ఆమె తన రాజీనామాను ప్రకటించారు.నాలుగు నెలల క్రితమే ఆమె ఎంపీగా నామినేట్ అయ్యారు.తన రాజీనామాకు గల కారణాన్నివెల్లడించలేదు. పార్లమెంట్ సమావేశాలు జరగడానికి నాలుగు రోజుల ముందు ఆమె ఈ నిర్ణయం తీసుకోవడం కీలక పరిణామంగా మారింది.

## సంపాదకీయం

# చైనా గురించి ఆయాస పడాలా!



'దీనమ్మ జీవితం' అన్నట్లుగా చైనాలో ఏ పరిణామం జరిగినా మీడియాలో కొందరు పెద్దలకు పండగే. అధినేత షీ జిన్‌పింగ్ మీద తిరుగుబాటు చేసి కొత్త నేతను ఎన్నుకుంటారంటూ గతంలో ఎంత యాగీ చేసిందీ చూశాము. తరువాత తేలుకుట్టిన దొంగల మాదిరి ఉన్నారు. చైనా ప్రభుత్వం, అభివృద్ధి, సాధించిన విజయాల గురించి ప్రకటించినపుడు అవన్నీ ఉత్తుత్తి అంకెలే అని పిట్టకతలు చెబుతారు. తాజాగా తొలి ఆరునెలల్లో ఆర్థిక రంగంలో తలెత్తిన వడిదుడుకుల గురించి ప్రస్తావించి వివరాలను ప్రకటించింది. దీన్ని పట్టుకొని ఇంకేముంది చైనా అధోగతి పాలవుతోందంటూ చిలవలు పలవలుగా వ్యాఖ్యానాలు చేస్తున్నారు. వర్తమాన సంవత్సరంలో తమ వృద్ధి రేటు లక్ష్యం 4.5 నుంచి ఐదు శాతం వరకు నిర్ణయిం చినట్లు ప్రభుత్వం గతంలో ప్రకటించింది. అయితే ఆరు నెలల్లో వృద్ధి రేటు 4.7శాతమే నమోదైంది. మొదటి మూడు నెలల్లో ఐదుశాతం నమోదు కాగా తదుపరి అది 4.3శాతమే అయింది గనుక సంబర పడుతున్నారు. 'ఇంకా ఆరు నెలల సమయం ఉంది, ఇంకా పెరుగుతుందా, తగ్గుతుందా అన్నది అనేక పరిస్థితుల మీద ఆధారపడి ఉంటుంది. తాజా తగ్గుదలను గుణపాఠంగా తీసుకోవాలని' దేశ పౌరులకు ప్రభుత్వం చెప్పింది. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి పెరుగుతున్నప్పటికీ ఆరునెలల్లో 4.7శాతం పెరుగుదలను తక్కువ అంచనావేసి చంకలు కొట్టుకొంటే ఆయాసం తప్ప ఇతర దేశాలకు ఒరిగేదేమీ ఉండదు. చైనాలో వృద్ధి రేటు ఎందుకు తగ్గిందో తులనాత్మకంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రపంచ వస్తూత్పత్తి ఫ్యాక్టరీగా పేరు తెచ్చుకున్న చైనా ఇటీవలి కాలంలో తక్కువ ధరల్లో తయారు చేసే వినిమయ వస్తువుల మీద కేంద్రీకరణ తగ్గించింది. అధునాతన సాంకేతిక ప్రక్రియలతో తయారయ్యే, హరిత ఉత్పత్తుల మీద కేంద్రీకరించి పశ్చిమ దేశాలకు సవాలు విసురుతోంది. మార్కెట్‌లో తీవ్రమైన పోటీని ఎదుర్కోవటం అంతతేలిక కాదు, అయినా 'పరుగెత్తి పాలు తాగటం కంటే నిలబడి నీళ్లు తాగటం' మేలన్నట్టు ముందుకు పోతోంది. చిప్స్, మొబైళ్ల తయారీకి ప్రోత్సాహకంగా రూ.1.89లక్షల కోట్లు కేటాయించినట్లు మన కేంద్ర ప్రభుత్వం పన్నెండేండ్ల తరువాత గొప్పగా ప్రకటించింది.అసలు లేనిదాని కంటే కుంటిదో గుడ్డిదో ఏదో ఒక గుర్రం ఉంటే బండిలాగించవచ్చు న్నట్లుగా ఈ చర్యను పరిగణించాలి. వర్తమాన ప్రపంచంలో యంత్రం నుంచి కాఫీ తీసుకోవాలన్నా, యుద్ధ విమానాలను నడపాలన్నా చిప్ కావాల్సిందే. గూగుల్ కృత్రిమ మేధ చెప్పిన సమాచారం ప్రకారం ప్రస్తుతం చైనా రోజుకు 140 కోట్ల చిప్స్ తయారు చేస్తున్నది. మోడీ ప్రకటించిన రాయితీలు అమల్లోకి వచ్చిన తరువాత మన ఉత్పత్తి రోజు 7.5నుంచి ఎనిమిది కోట్ల వరకు పెరుగుతుందట, అప్పటి వరకు చైనా చేతులు ముడుచుకు కూర్చుంటుందా? చిప్స్ తయారీలో ప్రస్తుతం చైనా తిరుగుబాటు ప్రాంతమైన తైవాన్ రాష్ట్రం, అమెరికా, మొత్తంగా ఐరోపా దేశాలు అగ్రస్థానంలో ఉన్నాయి. వాటిని వెనక్కు నెట్టేందుకు చైనా ముందుచూపుతో వ్యవహరిస్తే తిరోగామి ఆలోచనలతో ఉన్న బీజేపీ, దాన్ని సమర్థించే పార్టీలు దేశాన్ని ఎంత వెనక్కు నెట్టాయో అర్థం చేసుకోవచ్చు.వివిధ రంగాలలో దేశం వెనుకబడి ఉండటానికి గాంధీ, నెహ్రూ నాయకత్వాలే కారణమని ఎంతకాలం పనికిరాని మాటలు చెబుతారు? చైనాతో ముడిపడిన సరఫరా గొలుసును బద్దలు కొట్టాలని, భారత్‌ను ప్రత్యామ్నాయంగా తయారు చేయాలని పశ్చిమదేశాలు ప్రయత్ని స్తున్నాయి. నిజమే కదా అనుకొని కేంద్ర ప్రభుత్వం పన్నెండేళ్లు చూసింది. చైనా జెట్ వేగంతో వెళుతుంటే మన భుజాలను మనమే చరుచుకుంటూ విదేశీ పెట్టుబడి అనే కరువని మబ్బులను చూస్తూ ఎడ్ల బండిలో ప్రయాణిస్తున్నాం. వర్తమాన సంవత్సరం జనవరి-జూన్ మాసాల్లో రెండు దేశాల వాణిజ్య లావాదేవీలు రికార్డులను బద్దలు కొట్టి 91.72 బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ మొత్తంలో మన దిగుమతులే 79.41 బి.డాలర్లు, చైనా వాణిజ్య మిగులు 67.1బి.డాలర్లు. దీన్ని మరో విధంగా చెప్పాలంటే చైనాకు మనం ఆరునెలల్లోనే అంత మొత్తాన్ని పళ్లెంలో పెట్టి సమర్పించుకున్నాం. ప్రస్తుతం చైనాలో 15వ పంచవర్ష ప్రణాళిక(2026-30) అమలు చేస్తున్నారు. మోడీ అధికారానికి వచ్చిన తరువాత ఏ యేటికాయేడు లక్ష్యాల నిర్దేశంతో దేశాన్ని ఉరుకులు పరుగులు పెట్టిస్తానని నిటి ఆయోగ్ అని పేరుపెట్టారు. దాన్ని వంది మాగధులు మోడినోమిక్స్ అని ప్రచారం చేశారు. ప్రధాని ఆర్థిక సలహాదారులు, ఆ సంస్థ సారధులుగా ఎవరు వస్తే వారి బుర్రలో తలెత్తిన ఆలోచనల గురించి చెప్పారు తప్ప మరొకటి కాదు. మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ ఇలా ఎన్ని పేర్లుపెట్టినా పారిశ్రామిక ఉత్పాదకత పెరగలేదు. దిగుమతే దిక్కుగా మారాయి. యావత్ దేశాన్ని దిక్కులేనిదిగా మార్చేశారు. ఎవరైనా ఉద్యోగాలు, ఉపాధి గురించి అడిగితే సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తుల వంటి వారే పరాన్న జీవులు, బొద్దింకలని వర్ణించటాన్ని చూశాము. దాని గురించి మోడీ స్పందించలేదు, మౌనంగా ఉన్నారంటే అర్థం ఆయనదీ అదే భావజాలం, కాదంటారా!

## మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా యూత్ అధ్యక్షుడు సింగం అరుణ్ పటేల్ అద్వర్యంలో చేరికలు..

**తెలంగాణ రాజ్యాధికార పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతు...**



**నాగారం, జూలై 16:- (నేటి దర్శిని):** మేడ్చల్--మల్కాజిగిరి తెలంగాణ రాజ్యాధికార పార్టీకి రోజురోజుకూ ప్రజా మద్దతు పెరుగుతోంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ అధ్యక్షుడు సింగం అరుణ్ పటేల్, యువజన ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ లు మాట్లాడుతు పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వం, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బంగ్లగూడ ఆర్జీ కాలనీకి చెందిన పలువురు నాయకులు గురువారం తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సామాజిక న్యాయం, బీసీ రాజ్యాధికార సాధనే పార్టీ లక్ష్యమని, ప్రజల కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్. బాలకృష్ణ, పోతారం శివకుమార్, పోతారం నవీన్ కుమార్, డి. శివ, సీహెచ్. శివాజీ, దర్శనపు ప్రభాకర్, మురళి, బిట్టు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు.

# జిఓలు చూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమా?

**నారాయణఖేడ్,జులై 16 (నేటి దర్శిని):** స్వర్గీయ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి,అప్పటి ఎమ్మెల్యే మరియు ఎంపి సురేష్ శెట్కార్ హయాంలో వచ్చినా జిఓలకు నిధులు మంజూరు అయ్యాయని,భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక అప్పటి జిఓ లకు మంజూరైన నిధులతోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరిగాయని, నిరూపిస్తే భూపాల్ రెడ్డి రాజకీయ సన్యాసం తీసుకుంటారా? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు.గురువారం ఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ..మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిని అసభ్య పదజాలంతో దూషించడం సబబు కాదు అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాడు భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న తన్నీరు హరీష్ రావు తన స్వార్థం కోసం సింగూరు జలాలు 16 టిఎంసిలు అక్రమంగా సిద్ధిపేట,సిరిసిల్లకు తరలించారు అన్నారు.బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టులపై ఎంతో ప్రేమను ఒలకబోస్తున్న హరీష్ రావ్ ఏడాదిన్నరా కాలంలో పూర్తి చేస్తామని చెప్పి ఎందుకు పూర్తి చేయలేరు అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే సంజీవరెడ్డి నియోజకవర్గంలో విద్యా,వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించారని అందులో భాగంగానే వాసర్ వద్ద 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల,జర్మనీ,జపాన్ లాంటి దేశాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నారాయణఖేడ్ లో



అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు అన్నారు.ఎందుకు పనికిరాకుండా ఉన్న గ్రంథాలయాన్ని పునరుద్దరించి,విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి వారు ఉద్యోగాలు సాధించడానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించారు అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ సబ్ స్టేషన్ లు మేమే ఏర్పాటు చేశామని చెబుతున్న భూపాల్ రెడ్డి వాస్తవాలు తెలుసుకోవాలని,బిఆర్ఎస్ హయాంలో 4,5 సబ్ స్టేషన్ లు మాత్రమే ఏర్పాటు చేశారని మిగతావి మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినవే అన్నారు. తిమ్మాపూర్,ఇరక్ పల్లి,సిర్గాపూర్ గ్రామాల వద్ద 132/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లను కూడ ఏర్పాటు చేయనున్నాము అన్నారు.కాంగ్రెస్ హయాంలో వేసిన రోడ్లను మిషన్ భగీరథ పేరుతో మంచి రోడ్లను విధ్వంసం చేసింది బిఆర్ఎస్ నాయకులు కాదా అన్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతుందని,10 ఏళ్లలో నియోజకవర్గంలో పేదలకు బిఆర్ఎస్ ఒక్క ఇంటిని కూడా ఇవ్వలేదని పైగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తుంటే చూసి తట్టుకోలేక పోతున్నారు అన్నారు.ఖేడ్ నియోజకవర్గం ఎంపి సురేష్ శెట్కార్,ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాలనలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని,కాదని అంటే బహిరంగ చర్చకు సిద్ధమా అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్ పాటిల్,తాహెర్ అలీ,షారుఖ్ ఖాన్,ముంతాజ్,పండరిరెడ్డి,గోపాల్ రెడ్డి, మహేష్ చౌహన్, రమేష్ చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో వైభవంగా జగన్నాథ రథయాత్ర....



**నాగారం, జూలై 16:- (నేటి దర్శిని):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని పూరి జగన్నాథ్ రథయాత్ర గురువారం వైభవంగా సాగింది. వందలాదిమంది భక్తుల భక్తిపారవశ్యం మధ్య ఆధ్యాత్మిక శోభతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ వార్డ్ సభ్యులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, రవీందర్ రెడ్డి, రాజు, ప్రభుజీ, అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంపై గోకాఫస్లవాడ్ రైతులకు అవగాహన

**- రైతులు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ మల్లమ్మ సూచన**



**(నేటి దర్శిని): కొడంగల్ జులై 16:-** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం గోకఫస్లాబాద్ గ్రామంలో సర్పంచ్ మల్లమ్మ ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం లోపించే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎల్ నినో కారణంగా రాబోయే రోజుల్లో వర్షపాతంలో లోపం ఏర్పడే ప్రమాదం ఉన్నందున రైతులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ మల్లమ్మ ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఈవో జ్యోతి పంచాయతీ సెక్రటరీ శ్రీధర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు ప్రస్తుత వర్షపాత పరిస్థితి నీటిపారుదల వనరుల లభ్యత బోర్‌వెల్ నీటి పరిస్థితిపై సమగ్రంగా అవగాహన కల్పించారు. తగినంత నీటి వనరులు ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే రైతులు పంటలు విత్తాలని సర్పంచ్ మల్లమ్మ అగ్రికల్చర్ ఏఈఓ రైతులకు విజ్ఞప్తి చేశారు.ఎల్ నినో ప్రభావం వల్ల విత్తనాలు లేదా పంటలు దెబ్బతినే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున ముఖ్యంగా లోటు అధిక లోటు వర్షపాతం నమోదయ్యే ప్రాంతాల్లో తగినంత వర్షపాతం లేదా నీటిపారుదల అందుబాటులో లేకపోతే పంటలు వేయవద్దని స్పష్టంగా సూచించారు.ఒకవేళ రైతులు పంట వేయాలనే పట్టుదలతో ఉంటే తక్కువ నీటితో సాగు చేయగల మెట్ట పంటలను ఎంచుకునేలా మార్గనిర్దేశం చేశారు.ఎల్ నినో ప్రభావాలు పొంచి ఉన్న ప్రమాదాలు వ్యవసాయ శాఖ జారీ చేసిన సూచనలను గ్రామ రైతులు పాటించాలని తద్వారా నష్టాలను నివారించుకోవాలని సర్పంచ్ మల్లమ్మ పేర్కొన్నారు.

# అమీర్‌పేట్‌లో అక్రమ నిర్మాణాల అడ్డా










**● అధికారుల మౌనం వెనుక మర్మమేంటి.?**
**● ప్రభుత్వ ఖజానాకు కోట్ల నష్టం.. ప్రజల ప్రాణాలతో చెలగాటమా.?**

**అమీర్‌పేట్ (నేటి దర్శిని)** హైదరాబాద్‌లో అత్యంత రద్దీగా ఉండే అమీర్‌పేట్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. భవన నిర్మాణ నిబంధనలను బేఖాతరు చేస్తూ అదనపు అంతస్తులు, సెట్‌బ్యాక్ ఆక్రమణలు, పార్కింగ్ స్థలాల మాయం, నివాస అనుమతులతో వాణిజ్య సముదాయాల నిర్మాణం వంటి ఉల్లంఘనలు బహిరంగంగానే జరుగుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమాలను అడ్డుకోవాల్సిన యంత్రాంగమే మౌనంగా ఉండటంతో నిర్మాణదారులు మరింత రెచ్చిపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

స్థానికుల కథనం ప్రకారం అనుమతులు ఒక విధంగా తీసుకుని నిర్మాణాలు మాత్రం మరో విధంగా కొనసాగుతున్నా అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయడం లేదని అంటున్నారు. నిర్మాణం ప్రారంభ దశలోనే చర్యలు తీసుకుంటే సమస్య అక్కడికక్కడే ముగిసేదని, కానీ భవనం పూర్తయ్యే వరకు అధికారులు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాల కారణంగా ప్రభుత్వానికి రావాల్సిన అభివృద్ధి ఛార్జీలు, వివిధ ఫీజులు, జరిమానాలు పూర్తిస్థాయిలో వసూలు కాక ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. చట్టాన్ని గౌరవిస్తూ అన్ని అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపట్టే యజమానులు నష్టపోతుండగా, నిబంధనలు ఉల్లంఘించే వారికి మాత్రం ఎలాంటి భయం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తమవుతోంది.

అమీర్‌పేట్ వంటి అత్యంత రద్దీ ప్రాంతంలో సెట్‌బ్యాక్‌లు లేకుండా, పార్కింగ్ సౌకర్యాలు కల్పించకుండా నిర్మించిన భవనాలు భవిష్యత్తులో పెను ప్రమాదాలకు కారణమయ్యే అవకాశముందని పట్టణ ప్రణాళిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అగ్నిప్రమాదం సంభవించినా ఫైర్ ఇంజిన్లు లోపలికి వెళ్లలేని పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని, రోడ్లపై ట్రాఫిక్ రద్దీ, వర్షపు నీటి నిల్వలు, డ్రైనేజీ సమస్యలు మరింత తీవ్రం కావచ్చని సూచిస్తున్నారు.

ప్రజావాణి, ఆన్‌లైన్ పోర్టల్‌లు, స్థానిక కార్యాలయాల్లో ఎన్నో ఫిర్యాదులు నమోదు చేసినా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ప్రజలకు తెలియజేయడం లేదని సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులను స్వీకరించడం మాత్రమే కాకుండా, వాటిపై చేపట్టిన చర్యలను పారదర్శకంగా వెల్లడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాలు పెరుగుతుండటంతో ఫుట్‌పాత్‌లు కనుమరుగవడం, రోడ్ల వెడల్పు తగ్గిపోవడం, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. నగర ప్రణాళికను ధ్వంసం చేసే ఇటువంటి నిర్మాణాలను నిర్లక్ష్యం చేయడం ప్రజల భద్రతతో చెలగాటమేనని మండిపడుతున్నారు.అమీర్‌పేట్ సర్కిల్ పరిధిలోని అన్ని నిర్మాణాలపై ప్రత్యేక సర్వే నిర్వహించి, అనుమతులను ఉల్లంఘించిన భవనాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమాలకు సహకరించిన అధికారులు, బాధ్యుల పాత్రపై కూడా స్వతంత్ర విచారణ జరిపి నిజాలు వెలికితీయాలని డిమాండ్ చేస్తున్నారు. చట్టం అందరికీ సమానమనే నమ్మకాన్ని నిలబెట్టాలంటే అక్రమ నిర్మాణాలపై రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని, లేకపోతే అమీర్‌పేట్ సర్కిల్ అక్రమ నిర్మాణాలకు చిరునామాగా మారిపోతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక

## తరచూ తలనొప్పితోపాటు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..

- జాగ్రత్త, అది బ్రెయిన్ ట్యూమర్ కావచ్చు..



నేటి వేగవంతమైన జీవనశైలిలో తలనొప్పి, అలసట, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలను చాలామంది సాధారణ విషయాలుగానే భావించి నిర్లక్ష్యం చేస్తున్నారు. ఒత్తిడి, మైగ్రేన్, వయసు ప్రభావం లేదా నిద్రలేమి కారణంగానే ఇవి వస్తున్నాయని అనుకుని నొప్పి నివారణ ట్యాబ్లెట్లనను వేసుకుని సరిపెట్టుకుంటున్నారు. అయితే ఇలాంటి లక్షణాలు కొన్ని సందర్భాల్లో మెదడు కణితి (బ్రెయిన్ ట్యూమర్) వంటి తీవ్రమైన వ్యాధికి తొలి సంకేతాలు అయ్యే అవకాశాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మెదడు కణితుల చికిత్సలో ప్రస్తుతం ఎన్నో ఆధునిక సాంకేతికతలు అందుబాటులో ఉన్నప్పటికీ, చాలా మంది రోగులు సరైన సమయంలో వైద్యులను సంప్రదించకపోవడం వల్లే చికిత్స ఆలస్యమవుతోందని నిపుణులు చెబుతున్నారు. ప్రారంభ దశలో కనిపించే లక్షణాలు సాధారణ ఆరోగ్య సమస్యలను పోలి ఉండటంతో, చాలామంది నెలల తరబడి వాటిని నిర్లక్ష్యం చేస్తుంటారు.

**ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త..**

తలనొప్పి, తరచూ వాంతులు కావడం, చూపు మసకబారడం లేదా తగ్గిపోవడం, కారణం లేకుండా ఫిట్స్ రావడం, జ్ఞాపకశక్తి బలహీనపడటం, వ్యక్తిత్వంలో మార్పులు, నడిచేటప్పుడు సమతుల్యత కోల్పోవడం, చేతులు లేదా కాళ్లలో బలహీనత వంటి లక్షణాలు కనిపించినప్పుడు వాటిని సాధారణ సమస్యలుగా తీసుకోవద్దని సూచిస్తున్నారు. చాలామంది తలనొప్పిని ఉద్యోగ ఒత్తిడికి, జ్ఞాపకశక్తి తగ్గడాన్ని వయసు ప్రభావానికి, నడకలో తడబాటును అలసటకు ఆపాదిస్తూ ఉంటారు. ఈ విధంగా లక్షణాలకు తామే కారణాలు వెతుక్కోవడం వల్ల అసలు వ్యాధి గుర్తించడంలో ఆలస్యం జరుగుతుంది. చివరకు స్కానింగ్ పరీక్షలు చేయించే సమయానికి వ్యాధి మరింత ముదిరే అవకాశం ఉంటుంది. మెదడు కణితి అంటే ప్రాణాపాయం తప్పదనే అపోహ కూడా చాలా మందిలో ఉంటుంది. ఈ భయం వల్లే కొందరు పరీక్షలు చేయించుకోవడానికి వెనుకాడుతుంటారు. అయితే అన్ని బ్రెయిన్ ట్యూమర్లు క్యాన్సర్ కావని, చాలావరకు అవి నిరపాయమైనవే ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. క్యాన్సర్‌గా నిర్ధారణ అయిన సందర్భాల్లో కూడా కణితి రకం, అది ఉన్న ప్రాంతం, ఎంత త్వరగా గుర్తించారనే అంశాలపై చికిత్స ఫలితాలు ఆధారపడి ఉంటాయి.

**ప్రారంభ దశలో గుర్తిస్తే..**

వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్సకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి. శస్త్రచికిత్సను మరింత సురక్షితంగా, కచ్చితంగా నిర్వహించేందుకు ప్రస్తుతం న్యూరోనావిగేషన్, ఇన్‌ట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్, ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ, అవేక్ క్రానియోటమీ, మినిమల్లీ ఇన్వాసివ్ ఎండోస్కోపిక్ విధానాలు వంటి అత్యాధునిక సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయి. అలాగే కృత్రిమ మేధ (ఏఐ) సహాయంతో శస్త్రచికిత్సకు ముందే చికిత్స ప్రణాళికను మరింత సమర్థవంతంగా రూపొందించే అవకాశాలు కూడా పెరుగుతున్నాయి. అయితే ఎంత ఆధునిక సాంకేతికత ఉన్నా, రోగి సరైన సమయంలో వైద్యులను సంప్రదించినప్పుడే వాటి ప్రయోజనం పూర్తిగా లభిస్తుంది. అందుకే తలనొప్పి లేదా ఇతర నరాల సంబంధిత లక్షణాలు పదేపదే వస్తున్నప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రజల్లో అవగాహన పెరగడం, లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించడం వల్ల మెదడు కణితుల చికిత్సలో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని వారు పేర్కొంటున్నారు.

# యాపిల్ మన ఆరోగ్యానికి నిజంగానే మేలు చేస్తుందా..

## వైద్య నిపుణులు ఏమంటున్నారు..?

రోజూ ఒక యాపిల్ తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందనే మాట చాలాకాలంగా వినిపిస్తోంది. ఈ సామెతకు శాస్త్రీయ ఆధారాలు కూడా కొంతవరకు ఉన్నాయని అనేక పరిశోధనలు సూచిస్తున్నాయి. యాపిల్‌లో విటమిన్లు, ఖనిజాలు, పీచు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటంతో శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి. సమతుల ఆహారంలో భాగంగా యాపిల్‌ను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ నుంచి గుండె ఆరోగ్యం వరకు పలు ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుంది. యాపిల్‌లో విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్ బి6, రైబోఫ్లావిన్ వంటి విటమిన్లతోపాటు కాపర్, మెగ్నీషియం, పొటాషియం, మాంగనీస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే ఇందులో ఉండే పీచు పదార్థం రోజువారీ ఫైబర్ అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది.

**జీర్ణసమస్యలకు, బరువు తగ్గేందుకు..**

యాపిల్‌లోని పీచు జీర్ణక్రియను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది పేగుల కదలికలను సక్రమంగా ఉంచి మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండేందుకు కూడా తోడ్పడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా యాపిల్ మంచి ఎంపికగా నిలుస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగించి ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. దీంతో అతిగా తినే అలవాటు తగ్గే అవకాశం ఉంటుంది. మధుమేహం ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో యాపిల్‌లోని పాలీఫెనాల్స్ కొంతవరకు సహాయపడతాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇవి కార్బోహైడ్రేట్ల శోషణ వేగాన్ని తగ్గించడంలో, ఇన్సులిన్ పనితీరుకు మద్దతు ఇవ్వడంలో కీలకపాత్ర పోషిస్తాయని చెబుతున్నారు. అయితే మధుమేహం ఉన్నవారు యాపిల్‌ను కూడా పరిమిత మోతాదులో, వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సూచనల మేరకు తీసుకోవడం మంచిది.

**రక్తహీనత, గుండె ఆరోగ్యానికి..**

రక్తహీనతతో బాధపడేవారికి కూడా యాపిల్ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి అవసరమైన



పోషకాలలో ఒకటి. అయితే తీవ్రమైన రక్తహీనతను కేవలం యాపిల్‌తోనే నివారించడం సాధ్యం కాదు. ఇతర ఐరన్ అధికంగా ఉండే ఆహారాలతోపాటు అవసరమైతే వైద్య చికిత్స కూడా తీసుకోవాలి. యాపిల్ గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, క్వెర్సెటిన్ వంటి ఫ్లేవనాయిడ్లు శరీరంలో వాపును తగ్గించడంలో, చెడు కొలెస్ట్రాల్ ఆక్సీకరణను నిరోధించడంలో సహాయపడుతుంది. దీంతో గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుంది. యాపిల్ పేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు తోడ్పడుతుంది. దీంతో జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడటంతోపాటు శరీర జీవక్రియలు కూడా సక్రమంగా సాగేందుకు సహాయపడుతుంది. హానికరమైన పదార్థాలను శరీరం నుంచి బయటకు పంపడంలో కూడా ఇది దోహదపడుతుంది. తరచూ నీరసంగా అనిపించే వారికి యాపిల్ శక్తినిచ్చే పండ్లలో ఒకటిగా పరిగణిస్తారు. ఇందులోని పోషకాలు శరీరానికి శక్తిని అందించడంలో, కండరాల బలహీనతను తగ్గించడంలో కొంతవరకు సహాయపడతాయి. అనారోగ్యం నుంచి కోలుకుంటున్నవారికి కూడా దీనిని సాధారణంగా ఆహారంలో చేర్చుతుంటారు.

**కంటి ఆరోగ్యానికి, చర్మానికి..**

యాపిల్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించి వయస్సు పెరుగుతున్న కొద్దీ వచ్చే కొన్ని కంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. చర్మ ఆరోగ్యానికి కూడా యాపిల్ ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షించి ముడతలు, వృద్ధాప్య లక్షణాలు త్వరగా కనిపించకుండా చేయడంలో కొంతవరకు దోహదపడతాయి. అలాగే చర్మ కాంతిని కాపాడటానికి కూడా సహాయపడుతుంది. యాపిల్‌ను నమిలి తినడం వల్ల దంతాలు, చిగుళ్లు కొంతవరకు శుభ్రంగా ఉండేందుకు సహాయపడుతుంది. ఇందులోని ఫైబర్ నోటిలోని బ్యాక్టీరియా పెరుగుదలను తగ్గించడంలో కొంత ప్రయోజనం చేకూర్చుతుంది. అయితే ఇది దంతాలను బ్రష్ చేయడానికి ప్రత్యామ్నాయం కాదు. రోజూ రెండుసార్లు దంతాలను శుభ్రం చేసుకోవడం, దంత వైద్యుడిని క్రమం తప్పకుండా సంప్రదించడం కూడా అంతే ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

# చుండ్రు అసలు ఎందుకు వస్తుంది..

-ఈ ఒక్క పదార్థంతో సమస్యకు చెక్ పెట్టవచ్చు..



చుండ్రు చాలా మందిని ఇబ్బంది పెట్టే సాధారణ తల చర్మ సమస్య. తలలో దురద, తెల్లని పొరలు రాలిపోవడం, జుట్టు నిర్జీవంగా కనిపించడం వంటి లక్షణాలు దీనివల్ల కనిపిస్తాయి. చుండ్రుకు ప్రధాన కారణాల్లో ఒకటి మలాసెజియా అనే ఫంగస్ అధికంగా పెరగడం. ఈ సమస్యను తగ్గించడంలో నిమ్మకాయను సహజసిద్ధమైన గృహచికిత్సగా చాలాకాలంగా ఉపయోగిస్తున్నారు. నిమ్మలో ఉండే సిట్రిక్ యాసిడ్, యాంటీ మైక్రోబియల్ గుణాలు తల చర్మాన్ని శుభ్రపరచడంతోపాటు ఫంగస్ పెరుగుదలను నియంత్రించడంలో సహాయపడతాయి. నిమ్మరసంతోపాటు ఉసిరికాయ రసం కలిపి ఉపయోగించడం చుండ్రు తగ్గించడంలో ఉపయోగకరంగా ఉంటుంది. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసానికి రెండు టేబుల్ స్పూన్ల ఉసిరికాయ రసం కలిపి కాటన్ సహాయంతో తల చర్మానికి పట్టించాలి. సుమారు 30 నిమిషాల తర్వాత నీటితో శుభ్రంగా కడిగేయాలి. ఈ మిశ్రమం తల చర్మంలోని మృతకణాలను తగ్గించడంతోపాటు జుట్టు కుదుళ్లకు పోషణనిచ్చి సహజమైన మెరుపును అందించడంలో సహాయపడుతుంది.

**పెరుగు లేదా తేనె..**

పెరుగుతో నిమ్మరసం కలిపి వాడటం కూడా చుండ్రును తగ్గించేందుకు మంచి మార్గంగా చెప్పవచ్చు. రెండు టేబుల్ స్పూన్ల పెరుగులో ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం కలిపి తల చర్మానికి పట్టించి 30 నిమిషాల తర్వాత మృదువైన షాంపూతో తలస్నానం చేయాలి. పెరుగులోని సహజ ఎంజైములు, నిమ్మలోని ఆమ్ల గుణాలు కలిసి చుండ్రును తగ్గించడంతోపాటు జుట్టును మృదువుగా ఉంచడంలో సహాయపడతాయి. నిమ్మరసం, తేనె కలయిక కూడా తల చర్మానికి మేలు చేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసంలో మూడు టేబుల్ స్పూన్ల తేనె కలిపి తలకు పట్టించి 20 నిమిషాల తర్వాత మైల్డ్ షాంపూతో కడగాలి. తేనెలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఫంగస్ పెరుగుదలను నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే తల చర్మాన్ని తేమగా ఉంచి పొడిబారడం, దురద వంటి సమస్యలను తగ్గిస్తాయి. మంచి ఫలితాల కోసం మూడు నుంచి నాలుగు రోజులకు ఒకసారి ఉపయోగించవచ్చు.

**గుడ్డు లేదా టీ డికాక్షన్..**

గుడ్డు, నిమ్మరసం మిశ్రమం కూడా జుట్టు సంరక్షణలో ఉపయోగపడుతుంది. ఒక గుడ్డును బాగా గిలక్కొట్టి అందులో ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని తల చర్మానికి పట్టించి 30 నిమిషాల తర్వాత మైల్డ్ షాంపూతో కడగాలి. గుడ్డు సహజ కండిషనర్‌గా పనిచేయడంతోపాటు మృతకణాలను తొలగించి జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. టీ డికాక్షన్‌తో నిమ్మరసం కలిపి ఉపయోగించడం కూడా చుండ్రును తగ్గించడంలో ఉపకరిస్తుంది. రెండు టీ స్పూన్ల టీ పొడిని అర కప్పు వేడి నీటిలో మరిగించి వడకట్టాలి. చల్లారిన తర్వాత అందులో ఒక టీ స్పూన్ నిమ్మరసం కలిపి తల చర్మానికి పట్టించాలి. సుమారు 20 నిమిషాల తర్వాత నీటితో శుభ్రంగా కడిగేయాలి. టీలోని యాంటీ ఆక్సిడెంట్లు, నిమ్మలోని యాంటీ మైక్రోబియల్ గుణాలు కలిసి తల చర్మాన్ని తాజాగా ఉంచడంలో సహాయపడతాయి. అయితే నిమ్మరసం నేరుగా తలకు ఉపయోగించే ముందు చిన్న భాగంలో పరీక్షించడం మంచిది. తల చర్మంపై గాయాలు, ఇన్‌ఫెక్షన్లు లేదా తీవ్రమైన దురద ఉంటే ఈ చిట్కాలను ఉపయోగించే ముందు చర్మవ్యాధి నిపుణులను సంప్రదించడం అవసరం. చుండ్రు ఎక్కువకాలం కొనసాగినా లేదా తీవ్రమైనా వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం

# కంటి సమస్యలు ఉన్నవారు తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే..

## వీటితో ఎన్నో ఉపయోగాలు..



కళ్లు పొడిబారడం (డ్రై ఐ సిండ్రోమ్) ప్రస్తుతం చాలా మందిలో కనిపిస్తున్న సాధారణ సమస్య. ఎక్కువసేపు కంప్యూటర్, మొబైల్ స్క్రీన్‌లను చూడటం, ఏసీ గదుల్లో ఎక్కువ సమయం గడపడం, వయస్సు పెరగడం, కొన్ని ఆరోగ్య సమస్యలు లేదా పోషకాల లోపం వంటి కారణాల వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. దీనివల్ల కళ్లలో మంట, ఎర్రబడటం, మసకగా కనిపించడం, కనురెప్పలు అతుక్కుపోయినట్లు అనిపించడం వంటి ఇబ్బందులు ఎదురవుతాయి. అయితే కొన్ని సహజమైన చిట్కాలు, సరైన ఆహారపు అలవాట్లు ఈ సమస్య నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. కళ్ల ఆరోగ్యానికి విటమిన్ ఎ, విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం అవసరం. ముఖ్యంగా విటమిన్ ఎ కంటి ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. క్యారెట్, బొప్పాయి, మామిడి, పాలకూర వంటి ఆకుకూరలు, పసుపు, ఎరుపు, ఆకుపచ్చ రంగు కూరగాయలను ఆహారంలో చేర్చడం వల్ల అవసరమైన పోషకాలు అందుతాయి. అలాగే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల కళ్లలో సహజంగా కన్నీటి ఉత్పత్తి మెరుగుపడి పొడిబారడం తగ్గే అవకాశం ఉంటుంది.

**ఈ చిట్కాలను పాటించాలి..**

కొబ్బరి నూనె కూడా డ్రై ఐ సమస్యలో కొంత ఉపశమనం కలిగిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, తేమను కాపాడే గుణాలు కళ్ల చుట్టూ ఉన్న చర్మాన్ని మృదువుగా ఉంచడంలో సహాయపడతాయి. రెండు నుంచి మూడు చుక్కల కొబ్బరి నూనెను కళ్ల చుట్టూ నెమ్మదిగా రెండు నుంచి మూడు నిమిషాలు మసాజ్ చేసి, చర్మం పూర్తిగా పీల్చుకునే వరకు వదిలేయాలి. అయితే నూనె నేరుగా కంట్లో పడకుండా జాగ్రత్త వహించాలి. కీరదోస ముక్కలను కళ్లపై ఉంచడం కూడా ఉపశమనం కలిగించే చిట్కాల్లో ఒకటి. చల్లగా ఉంచిన కీరదోస ముక్కలను 15 నిమిషాల పాటు కళ్లపై ఉంచితే మంట, దురద, ఎర్రదనం తగ్గడంలో సహాయపడుతుంది. కీరదోసలో ఉండే విటమిన్ ఎ కళ్లకు పోషణ అందించడంలో ఉపయోగపడుతుంది. రోజూ ఒక గిన్నె పెరుగు తినడం కూడా కళ్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పెరుగులో విటమిన్ డి, విటమిన్ బి, విటమిన్ ఎ వంటి పోషకాలు ఉండటంతో కళ్లకు అవసరమైన పోషణ అందించి పొడిబారడం వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

**ఎక్కువ సేపు ఫోన్ లేదా కంప్యూటర్ చూస్తే..**

కళ్లను తరచూ రెప్పవేయడం కూడా చాలా ముఖ్యమైన అలవాటు. రెప్పవేయడం వల్ల సహజంగా కన్నీటి పొర కంటి ఉపరితలంపై సమానంగా వ్యాపించి తేమను నిలబెడుతుంది. ముఖ్యంగా కంప్యూటర్ లేదా మొబైల్‌ను ఎక్కువసేపు ఉపయోగించే వారు ప్రతి కొద్ది నిమిషాలకు ఒకసారి రెప్పవేయడాన్ని అలవాటు చేసుకోవాలి. గోరువెచ్చని నీటిలో ముంచిన మెత్తని వస్త్రంతో కళ్లకు కాపడం పెట్టడం కూడా మంచి ఉపశమనం ఇస్తుంది. మెత్తని వస్త్రాన్ని గోరువెచ్చని నీటిలో ముంచి అదనపు నీటిని పిండి, కళ్లపై ఏడు నుంచి ఎనిమిది నిమిషాల పాటు ఉంచాలి. ఇలా చేయడం వల్ల కళ్ల చుట్టూ రక్తప్రసరణ మెరుగుపడి సహజమైన తేమ ఉత్పత్తికి దోహదపడుతుంది. అయితే కళ్లు పొడిబారడం ఎక్కువకాలం కొనసాగితే, తీవ్రమైన నొప్పి, చూపు తగ్గడం లేదా ఇతర అసాధారణ లక్షణాలు కనిపిస్తే ఇంటి చిట్కాలపై మాత్రమే ఆధారపడకుండా వెంటనే నేత్ర వైద్యుడిని సంప్రదించడం అవసరం.

# బిజినెస్

## ఇకపై 10 నిమిషాల్లోనే గ్యాస్ సిలిండర్ డెలివరీ!



ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులకు శుభవార్త. ఇకపై సిలిండర్ బుక్ చేసిన 10 నిమిషాల్లోనే డెలివరీ కానుంది. HPCL కంపెనీతో స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ఒప్పందం కుదుర్చుకుంది. క్విక్ కామర్స్ విధానంలో భాగంగా 5 కిలోలు, 10 కిలోల సిలిండర్లను డోర్ డెలివరీ చేయనున్నారు. ప్రస్తుతం బెంగళూరులో ఈ సేవలు ప్రారంభమైనా, త్వరలో అన్ని నగరాలకు విస్తరించనుంది. దీనికి ఎలాంటి గ్యాస్ కనెక్షన్ అవసరం లేదు. తొలుత గ్యాస్ బుక్ చేసుకున్న సమయంలో డెలివరీ డాక్యుమెంటేషన్, గుర్తింపు వెరిఫికేషన్ ఉంటుంది. అనంతరం రీఫిల్లింగ్‌కు ఎలాంటి డాక్యుమెంటేషన్ ఉండదు.

## రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 350 కొత్త వెర్షన్ లాంచ్



రాయల్ ఎన్‌ఫీల్డ్ తమ క్లాసిక్ 350 మోడల్‌ను అప్‌డేట్ చేసి దేశీయ మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధర రూ. 1,87,434 (ఎక్స్-షోరూమ్)గా నిర్ణయించారు. ఈ కొత్త ఎడిషన్‌లో అసిస్ట్ అండ్ స్లిప్పర్ క్లచ్, ఖుదీ టైప్-సీ ఛార్జింగ్ పోర్ట్ వంటి అదనపు ఫీచర్లు చేర్చారు. 349 సీసీ సింగిల్-సిలిండర్ ఇంజన్‌తో 20.2 Bhp పవర్, 27 చీఎ టార్క్ అందించే ఈ బైక్ 5-స్పీడ్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. సస్పెన్షన్ సెటప్‌లో మార్పులు లేవు, డ్యూయల్-ఛానల్ ఏబీఎస్‌తో డిస్క్ బ్రేకులు ఉన్నాయి.

## అలర్ట్.. మళ్లీ షాకిస్తున్న బంగారం ధరలు..

**తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంతుందో తెలుసా..?**



గత కొంత కాలంగా బంగారం ధరల్లో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల రికార్డు స్థాయిలో దూసుకెళ్లి.. సామాన్యులకు చుక్కలు చూపించిన పసిడి ధరలు.. తగ్గుముఖం పట్టాయి.. బులియన్ మార్కెట్‌లో తగ్గినట్లే తగ్గుతూ.. మళ్లీ పెరుగుతుండటం వినియోగదారుల్లో ఆందోళన కలిగిస్తోంది. అయితే.. ఇరాన్ -- అమెరికా యుద్ధం, అలాగే పలు ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితులతో బంగారం, వెండి ధరల్లో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇదిలాఉంటే.. సోమవారం భారీగా తగ్గిన బంగారం ధరలు, బుధవారం మళ్లీ పెరిగాయి.. ఒక్కరోజే పది గ్రాముల బంగారంపై రూ. 770 మేర ధర పెరిగింది. జులై 16 గురువారం పలు వెబ్‌సైట్ల ఆధారంగా ఉదయం 6 గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.

**24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాముల ధరపై రూ. 10 మేర పెరిగి.. రూ. 1,43,580 గా ఉంది. 22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములపై రూ. 10 పెరిగి.. రూ. 1,31,610 గా ఉంది.**

వెండి కిలో ధర రూ. 100 తగ్గి.. రూ. 2,34,900 లుగా ఉంది.

అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

**ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..**

హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,43,580, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,31,610 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,40,100 ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ. 1,43,580, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ. 1,31,610 ఉంది. వెండి కిలో ధర రూ. 2,40,100 ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 1,43,730, 22 క్యారెట్ల ధర రూ. 1,31,760 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,34,900 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 1,43,580, 22 క్యారెట్ల ధర రూ. 1,31,610 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,34,900 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 143,790, 22 క్యారెట్ల ధర రూ. 1,31,810 ఉంది. వెండి కిలో ధర రూ. 2,40,100 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,43,580, 22 క్యారెట్ల ధర రూ. 1,31,610 ఉంది. వెండి కిలో ధర రూ. 2,34,900 లుగా ఉంది.

## ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాలతో ప్రారంభమైనప్పటికీ, చివరికి మిశ్రమ ధోరణిలో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 1.44 శాతం లాభపడి 77,186.87 పాయింట్ల వద్ద ముగిసింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ స్వల్పంగా 0.024 పాయింట్లు తగ్గి 24,072.75 పాయింట్ల వద్ద స్థిరపడింది. రోజంతా జరిగిన ట్రేడింగ్‌లో పలు రంగాల షేర్లు కొనుగోలు ఆసక్తిని ఆకర్షించగా, మరికొన్ని విక్రయ ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. లేజర్ పవర్ అండ్ ఇన్‌ఫ్రా, గ్రిండ్‌వెల్ నార్టన్, శ్రీమతి బెక్టర్స్ ఫుడ్ స్పెషాలిటీస్



కంపెనీల షేర్లు లాభాలతో ముగిసి పెట్టుబడిదారులకు మంచి రాబడిని అందించాయి. ఇదే సమయంలో శ్రద్ధా రియల్టీ, ఐసీఐసీఐ లోంబార్డ్, జేఎన్‌కే ఇండియా కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిశాయి. విదేశీ మారకద్రవ్య మార్కెట్‌లో డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ రూ. 96.34 వద్ద కొనసాగింది. మార్కెట్‌లో పెట్టుబడిదారులు కార్పొరేట్ ఫలితాలు, ప్రపంచ మార్కెట్ల ధోరణి, విదేశీ పెట్టుబడుల ప్రవాహాలపై దృష్టి సారించడంతో ట్రేడింగ్ సెషన్ మొత్తం ఒడిదుడుకులు కనిపించినప్పటికీ, చివరికి సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి.

## ఇంగ్లండ్‌ను చిత్తు చేసి వరుసగా రెండోసారి ఫైనల్‌కు దూసుకెళ్లిన అర్జెంటీనా



అద్భుతమైన ఆటతీరుతో ఫిఫా ప్రపంచకప్ 2026 ఫైనల్లోకి అర్జెంటీనా దూసుకెళ్లింది. అట్లాంటా వేదిక జరిగిన రెండో సెమీ ఫైనల్లో ఇంగ్లండ్‌పై 2-1 తేడాతో చిరస్మరణీయమైన విజయాన్ని అందుకొని ఈనెల 20న స్పెయిన్‌తో జరిగే ఫైనల్ పోరుకు సిద్ధమైంది. హోరా హోరిగా సాగిన మ్యాచ్‌లో ఫస్ట్ ఆఫ్‌లో అర్జెంటీనా కెప్టెన్ మెస్సీని ఇంగ్లండ్ డిఫెండర్లు సమర్థవంతంగా అడ్డుకున్నారు. మ్యాచ్ 55వ నిమిషంలో ఇంగ్లాండ్ ఆటగాడు ఆంథోనీ గోర్డాన్ అద్భుత గోల్‌తో జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. అర్జెంటీనా ఓటమి అంచుల్లో నిలిచిన దశ నుంచి ఊహించని రీతిలో పుంజుకుంది. ఇందులో కెప్టెన్ మెస్సీ పాత్ర కీలకంగా మారింది. మ్యాచ్ ముగియడానికి కేవలం ఐదు నిమిషాల సమయం మాత్రమే ఉన్న దశలో అర్జెంటీనా ఆట స్వరూపాన్నే మార్చేసింది. 85వ నిమిషంలో మిడ్ ఫీల్డర్ ఎంజో ఫెర్నాండెజ్ డి బాక్స్- లాంగ్ రేంజ్ షాట్‌తో బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపాడు. దీంతో స్కోరు 1-1తో సమమైంది. ఇక 92వ నిమిషంలో (ఇంజ్యూరీ టైమ్) లియోనెల్ మెస్సీ అద్భుతమే చేశాడు. మెస్సీ అందించిన క్లాసిక్ క్రాస్‌ను సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ లౌటారో మార్టినెజ్ హెడర్ ద్వారా గోల్‌గా మలిచి అర్జెంటీనాకు 2-1తో తిరుగులేని విజయాన్ని అందించాడు. దీంతో ఫిఫా వరల్డ్ కప్‌లో మెస్సీ సేన వరుసగా రెండోసారి క్వాలిఫై అయింది. కాగా, ఈ మ్యాచ్‌లో ఓడిపోయిన ఇంగ్లండ్ 19న ఫ్రాన్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో మూడో స్థానం కోసం పోటీ పడనున్నది.

## రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌కు ఎండ్ కార్డ్..

**-లార్డ్స్ వన్డేనే రోహిత్ శర్మ చివరి మ్యాచ్?**
**-2027 వన్డే వరల్డ్ కప్ ప్లాన్స్‌లో లేని హిట్ మ్యాన్!**
**-బీసీసీఐ ఇప్పటికే రోహిత్‌కు క్లారిటీ ఇచ్చినట్లు సమాచారం**



భారత క్రికెట్ అభిమానులకు ఊహించని షాకింగ్ వార్త బయటకు వచ్చింది. టీమిండియా స్టార్ ఓపెనర్, డాషింగ్ బ్యాటర్ రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే టెస్ట్, టీ20లకు రోహిత్ గుడ్ బై చెప్పాడు. తాజాగా ఇంగ్లాండ్‌తో చారిత్రాత్మక లార్డ్స్ వేదికగా జరగబోయే వన్డే మ్యాచ్ రోహిత్ శర్మ కెరీర్‌లో చివరి అంతర్జాతీయ మ్యాచ్ అయ్యే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై సెలెక్టర్లు ఇప్పటికే అతడితో మాట్లాడి భవిష్యత్తు ప్రణాళికలపై పూర్తి స్పష్టత ఇచ్చినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. 2027 లో జరిగే వన్డే ప్రపంచకప్ కోసం సరికొత్త యువ జట్టును సిద్ధం చేయాలని బీసీసీఐ భావిస్తోందని సమాచారం. భారత సెలెక్షన్ కమిటీ 2027 వన్డే వరల్డ్ కప్ ప్రణాళికల్లో రోహిత్ శర్మకు చోటు లేదని తేల్చి చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. ఇంగ్లాండ్ పర్యటన ముగిసిన వెంటనే కొత్త ఓపెనర్లను నిలకడగా పరీక్షించాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. అందుకే ఈ ప్రతిష్టాత్మక సిరీస్ తర్వాత రోహిత్ శర్మను వన్డే జట్టు నుంచి పూర్తిగా పక్కన పెట్టాలని నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. రోహిత్ శర్మ వన్డే క్రికెట్‌లో ఇంకా కొనసాగాలని కోరుకుంటున్నా.. జట్టు భవిష్యత్ ప్రణాళికల దృష్ట్యా.. ఈ కఠిన నిర్ణయం తీసుకోక తప్పలేదని బీసీసీఐ వర్గాలు వెల్లడించినట్లు నివేదికలు తెలిపాయి. ఫిట్‌నెస్‌పై రోహిత్ ప్రత్యేకంగా శ్రమించినా కూడా సెలెక్టర్లు మాత్రం.. వన్డే ప్రపంచకప్ 2027 నాటికి యంగ్ ఓపెనర్‌తో బరిలోకి దిగాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. యశస్వి జైశ్వాల్‌తో కలిసి గిల్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం. సెలెక్టర్ల నిర్ణయంతో రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్ భవిష్యత్తుపై తీవ్ర సందిగ్ధత నెలకొంది. అయితే భవిష్యత్తులో ఆట నుంచి ఎలా తప్పుకోవాలనే విషయాన్ని పూర్తిగా రోహిత్ శర్మ వ్యక్తిగత నిర్ణయానికే సెలక్టర్లు వదిలేశారట. దీనిపై హిట్ మ్యాన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడనేది ఇప్పుడు కోట్లాది మంది ఫ్యాన్స్‌లో ఆసక్తికరంగా మారింది. జులై 19న భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య లార్డ్స్ వేదికగా మూడో వన్డే జరగనుంది.

# స్పోర్ట్స్

## టి-20ల్లో 1000 సిక్సులు.. పొలార్డ్ అరుదైన రికార్డు



వెస్టిండీస్ స్టార్ క్రికెటర్ కీరన్ పొలార్డ్ అరుదైన ఘనతను సాధించాడు. మేజర్ క్రికెట్ లీగ్‌లో భాగంగా వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఎనిమిది సిక్సులు బాదిన అతడు.. పొట్టి ఫార్మాట్‌లో 1000 సిక్సర్లు పూర్తి చేసుకున్నాడు. తద్వారా ఈ ఘనత సాధించిన రెండో క్రికెటర్‌గా నిలిచాడు. ఇప్పటికే ఈ ఘనతను విండీస్ దిగ్గజ క్రికెటర్ క్రిస్ గేల్(1056 సిక్సులు) సాధించాడు. ఇప్పుడు మరో వెస్టిండీస్ క్రికెటరే ఈ ఘనతను సాధించడం విశేషం. ఇప్పటివరకూ 746 టి-20 మ్యాచులు ఆడిన పొలార్డ్ 1001 సిక్సులతో పాటు 923 ఫోర్లు కూడా బాదాడు. ఇక ఈ లిస్ట్‌లో మూడు, నాలుగు స్థానాల్లోనూ వెస్టిండీస్ ప్లేయర్లే ఉన్నారు. 792 సిక్సులతో రసెల్ మూడో స్థానంలో, 764 సిక్సులతో పూరన్ 4వ స్థానంలో ఉన్నారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. పొలార్డ్ (25 బంతుల్లో 64: ఫోర్, 8 సిక్సులు) విధ్వంసకర ఇన్నింగ్స్‌కి పూరన్ మెరుపు శతకం చేయడంతో ఎంఐ న్యూయార్క్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 266 పరుగులు చేసింది. అయితే ఈ భారీ టార్గెట్‌ను ఎంఐ కాపాడుకోలేకపోయింది. ఫీడం బ్యాటర్లు స్టీవ్ స్మిత్(110 నాటౌట్), ఆండ్రియన్ గౌస్(132) సుడిగాలి శతకాలు బాది, మరో 8 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించారు. టి-20 ఫార్మాట్‌లో ఇదే అత్యధిక లక్ష్య ఛేదన.

# హుషార్ పిట్టలు' నుంచి 'టోంగా.. టోంగా' సాంగ్ రిలీజ్




అన్ను, వాసవి గణేషన్ కాంబోలో రూపొందుతోన్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషారు పిట్టలు' . పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు విడుదల చేస్తున్నాయి. ఆగస్టు 15న ఈ చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం టీజర్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. కాగా తాజా ఈ చిత్రం నుంచి టోంగా టోంగా అనే ఓ హుషారు గీతాన్ని బుధవారం విడుదల చేశారు. చరణ్ అర్జున్ సంగీత దర్శకత్వంలో ఎస్.ఎస్.చిరంజన్ సాహిత్యంతో, మెయిన్ కొరియోగ్రఫీతో ఈ పాట తెరకెక్కింది.దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. ఈ సినిమా టీజర్ తరువాత నన్ను అందరూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ తిట్టడం స్టార్ట్ చేసి నన్ను పాపులర్ చేశారు. అందరూ ఏదోదో ఊహించుకున్నారు. ఈ సినిమా విడుదల తరువాత సినిమా చూసి అందరూ మీరు సోషల్ మీడియాలో చేసిన నెగెటివ్ కామెంట్స్ వెనక్కి తీసుకుంటారు. అయితే ఇదే సినిమాను ఏ తమిళంలో, మలయాళంలో తీసి టీజర్‌ను విడుదల చేస్తే అందరూ ప్రశంసించేవారు. కానీ తెలుగు వాళ్ల మనకు చిన్న చూపు. తెలుగులో హుషార్ పిట్టలు ట్రెండ్ సృష్టించబోతుంది. విడుదల తరువాత ఇతర భాషల్లో ఈ తెలుగు సినిమా గురించి మాట్లాడుకుంటారు. పుట్ట చిట్టి పాత్రకు వాసవి ప్రాణం పోసింది. అందుకే ఆమె కాళ్లు మొక్కుతున్నాను. ఈ రోజు మా కాన్ఫిడెంట్‌కు కారణం ఏమిటో ఈ సినిమా విడుదల తరువాత అందరికి తెలుస్తుంది' అన్నారు. హీరో అన్ను మాట్లాడుతూ.. నా ఫేవరెట్ సింగర్ మంగ్లీ నా సినిమాలో పాట పాటడం ఆనందంగా ఉంది. ఈ పాటకు మంచి ట్యూన్‌ను చరణ్ అర్జున్ అందించారు. ఈ రోజు నా ఆత్మవిశ్వాసానికి కారణం దర్శకుడు బిక్షు, నిర్మాత వెంకట్. టీజర్ విడుదల చేశాం. చాలా వైరల్ అయ్యింది. టీజర్ చూసి అందరూ మిస్ అండర్ స్టాండింగ్ చేసుకున్నారు. సినిమా చూసిన తరువాత అందరి ఆలోచన మారిపోతుంది. సినిమాలో అసలైన మ్యాటర్ సినిమాలో ఉంది. నా సినిమాలో ఉన్న కంటెంట్ నాతో ఇంత కాన్ఫిడెన్స్‌ను ఇచ్చింది' అన్నారు.



హాట్ ఫోటో షూట్‌లతో మతిపోగుడుతోన్న శృతి హాసన్...

# టాక్సిక్' సినిమాను రిజెక్ట్ చేసిన స్టార్ హీరోయిన్ ఎవరో తెలుసా?




కేజీఎఫ్ 2 తర్వాత లాంగ్ గ్యాప్ తీసుకున్న యశ్ ఇప్పుడు టాక్సిక్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఇప్పటికే పలు సార్లు వాయిదా పడుతూ వస్తోన్న ఈ హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఆగస్టు 26న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. భారతీయ భాషలతో పాటు ఇంగ్లిష్ లోనూ ఈ సినిమా రిలీజ్ కానుండడం విశేషం. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో ఏకంగా ఐదు గురు హీరోయిన్లు నటిస్తున్నారు. నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్, కియారా అద్వానీ యశ్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. ఇప్పటివరకు విడుదలైన టీజర్లు, పాటలను బట్టి చూస్తే, ఈ చిత్రంలో చాలా హాట్ సీన్లు, యాక్షన్ సీన్లు ఓ రేంజ్ లో ఉంటాయని స్పష్టమవుతోంది. అయితే ఇందులో బ్రదర్ అండ్ సిస్టర్ సెంటిమెంట్ కూడా ఉందని తెలుస్తోంది. మరి ఇందులో యశ్ చెల్లెలిగా ఎవరు నటిస్తున్నారన్నది ఆసక్తికరంగా మారింది. కొందరేమో లేడీ సూపర్ స్టార్ నయనతార యశ్ కు సిస్టర్ గా నటిస్తుందని చెబుతున్నారు. ఈ సంగతి పక్కన పెడితే టాక్సిక్ సినిమాలో పలువురు బాలీవుడ్ ముద్దుగుమ్మలు నటిస్తున్నసంగతి తెలిసిందే. కియారా అద్వానీ మెయిన్ హీరోయిన్ అని ఇప్పటికే తెలిసిపోయింది. అలాగే హ్యూమా ఖురేషి, తారా సుతారియా కూడా యశ్ సినిమాలో యాక్ట్ చేస్తున్నారు. అయితే వీరందరి కంటే ముందే ఓ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కు టాక్సిక్ సినిమాలో అవకాశం వచ్చింది. కానీ ఆమె రిజెక్ట్ చేసింది. అలా చేజేతులా గోల్డెన్ ఛాన్స్ మిస్ చేసుకున్న ఆ ముద్దుగుమ్మ మరెవరో కాదు కరీనా కపూర్.హిందీలో స్టార్ హీరోయిన్ గా వెలుగొందుతోన్న కరీనాకు టాక్సిక్ సినిమాలో నటించే అవకాశం వచ్చింది. ఏ పాత్ర అనేది తెలియదు కానీ యశ్ తో కరీనా నటిస్తుందని తెగ ప్రచారం జరిగింది. ఒక వేళ ఇదే జరిగి ఉందే కరీనాకు ఇదే మొదటి దక్షిణాది సినిమా అయ్యేది . అలాగే ఫస్ట్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయ్యేది. అయితే ఏమైందో తెలియదు కానీ ఉన్నట్లుండి టాక్సిక్ సినిమా నుంచి తప్పుకుంది కరీనా. ఆ తర్వాతా ఆమె ప్లేస్ లోకి లేడీ సూపర్ స్టార్ నయనతార చేరిందని తెలుస్తోంది. ఇక టాక్సిక్ సినిమా విషయానికి వస్తే.. కేవీఎన్ ప్రొడక్షన్స్, యష్ మాన్‌స్టర్ మైండ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. అక్షయ్ ఒబెరాయ్, సుదేవ్ నాయర్, అమిత్ తివారీ సహా పలువురు విదేశీ నటీనటులు కూడా నటిస్తున్నారు. ఈ చిత్రానికి రవి బస్రూర్, తనిష్క్ బాగ్చి, ఫహీమ్ అబ్దుల్లా సంగీతం అందిస్తున్నారు. కొన్ని పాటలకు విశాల్ కూడా సంగీతం అందించారు.

# తమిళంలో బంపరాఫర్



'కాంతార: ఛాప్టర్ 1' చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపును సంపాదించుకుంది కన్నడ భామ రుక్మిణి వసంత్. ప్రస్తుతం ఆమె యశ్ 'టాక్సిక్', ఎన్టీఆర్ 'డ్రాగన్' వంటి భారీ చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ సొగసరి మరో బంపరాఫర్‌ను చేజిక్కించుకున్నట్లు తెలిసింది. రజనీకాంత్ తాజా చిత్రం 'ధర్మన్- ది డెడ్లీ డాక్టర్'లో ఈ భామ కీలక పాత్రకు ఎంపికైందని చెన్నై ఫిల్మ్‌నగర్ టాక్. కథాగమనంలో ఆమె క్యారెక్టర్‌కు చాలా ప్రాధాన్యత ఉంటుందని చెబుతున్నారు.'ధర్మన్' చిత్రంలో సిమ్రాన్ కథానాయికగా నటిస్తుండగా, రాశీఖన్నా ఇంపార్టెంట్ రోల్‌లో కనిపించనుంది. అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా త్వరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది. అగ్ర నటుడు కమల్‌హాసన్ నిర్మాణ బాధ్యతలు తీసుకున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్నందిస్తున్నారు.

# 'ఫౌజీ' వచ్చేది అప్పుడే



రెబెల్ స్టార్ ప్రభాస్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'ఫౌజీ'తో వెండితెరపై సందడి చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ భారీ పీరియడ్ యాక్షన్ చిత్రం డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుందని చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. హను రాఘవపుడి దర్శకత్వంలో, మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో, టి-సిరీస్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రాన్ని నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, భూషణ్ కుమార్ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే అద్భుతమైన టైటిల్ పోస్టర్‌తో అంచనాలు పెంచింది. రిలీజ్ డేట్ తో పాటు విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ పోస్టర్‌లో 'ఫౌజీ' ప్రపంచాన్ని, సినిమా భారీ స్థాయిని అద్భుతంగా ఆవిష్కరించారు. ప్రభాస్ ఇప్పటివరకు ఎప్పుడూ కనిపించని రగ్డ్, ఎమోషనల్ అవతార్‌లో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. యుద్ధంలో తీవ్రంగా గాయపడిన ఓ యోధుడిలా, రక్తంతో తడిసిన దుస్తులు, శరీరమంతా గాయాలతో, చుట్టూ నేలకూలిన సైనికుల మధ్య తుపాకీని పట్టుకుని నిశ్శబ్దంగా కూర్చున్న ప్రభాస్ లుక్ అదిరిపోయింది. ఆయన లుక్ ఓ యోధుడి త్యాగం, బాధ, ధైర్యం, పట్టుదలను చూపిస్తోంది. పొడవాటి జుట్టు, గడ్డం, యుద్ధం వల్ల అలసిపోయిన శరీరం, రక్తపు మరకలతో ఉన్న తెల్లటి ధోతీలో ప్రభాస్ చేసిన మేకోవర్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తోంది. తన హావభావాలతోనే బాధ, ధైర్యం, సంకల్పం, ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తపరిచే విధంగా పోస్టర్ రూపొందించారు. ముఖ్యంగా ఈ పోస్టర్ సినిమాలోని అత్యంత భారీ యాక్షన్ ఎపిసోడ్‌లలో ఒకదానికి సంబంధించినది. థియేటర్లలో ఈ సీక్వెన్స్ ప్రేక్షకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. 'ఫౌజీ' కేవలం యుద్ధ నేపథ్య చిత్రమే కాకుండా, భావోద్వేగాలతో కూడిన గొప్ప సినీ అనుభూతిని అందించే చిత్రంగా రూపొందుతున్నట్లు పోస్టర్ తెలియజేస్తోంది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుండగా, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భాను చందర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365